RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 30 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 23 బుధవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# కశ్మీర్‌లో మళ్లీ పేలిన ఉగ్ర తూటా

## ముష్కర దాడి....37 మంది టూరిస్టుల మృతి....





మంచుకొండల్లో ముష్కరమూక విరుచుకుపడింది. కుటుంబసభ్యులు, స్నేహి తులతో కలిసి మంగళవారం జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం వెళ్లిన పర్యాటకులపై బుల్లెట్ల వర్షం కురిపించింది. విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో 37 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఎంతోమంది గాయాల పాలయ్యారు. ఉగ్రవాదులు కేవలం హిందువులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

హిందువులను పక్కకు రమ్మని మరీ ముష్కరులు దాడులకు తెగబడ్డారు. 'మీ వల్లే మా మతం ప్రమాదంలో ఉంది' అని ఉగ్రవాదులు తమతో అన్నట్టు బాధితులు పేర్కొన్నారు. కాల్పుల గురించి తెలుసుకున్న కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా కశ్మీర్‌కు చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు.కాల్పుల ఘటనతో ప్రధాని మోదీ తన సౌదీ పర్యటనను రద్దు చేసుకుని భారత్‌కు తిరుగుపయనమయ్యారు. బుధవారం క్యాబినెట్ సెక్యూరిటీ కమిటీతో ప్రధాని భేటీ కానున్నారు. 2024 మే తర్వాత జమ్మూలో పర్యాటకులపై ఉగ్రదాడులు జరగలేదు. ఇటీవల పర్యాటకులపై జరిగిన అతిపెద్ద దాడి ఇదే.

**జమ్మూలో ఉగ్రదాడి**

**26 మంది పర్యాటకులు మృతి, పలువురికి గాయాలు**

**మృతుల్లో ఇద్దరు విదేశీయులు**

**మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం**

**హోం మంత్రికి ఫోన్ చేసిన ప్రధాని నరేంద్ర మోదీ**

**దాడి తామే చేశామని ప్రకటించిన టీఆర్ఎఫ్**

**జమ్మూకు వెళ్లి.. బాధితులను పరామర్శించిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా**

హిందువులనే లక్ష్యంగా చేసుకుని చంపిన ముష్కరులు 'మీ మోదీతో చెప్పుకో' అంటూ ఎద్దేవా చేసిన టెర్రరిస్ట్

రాష్ట్రపతి, మంత్రులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతాపం

### మోదీ సౌదీ పర్యటన రద్దు

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పెట్రేగిపోయారు. కొద్ది రోజుల నుంచి ప్రశాంతంగా ఉన్న జమ్మూలో మరోసారి అలజడి సృష్టించారు. ట్రెక్కింగ్‌కు వెళ్లిన పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపి 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. ముష్కరుల దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. మృతుల వివరాలను ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు.మినీ స్విట్జర్లాండ్‌గా పిలవబడుతున్న అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ప్రాంతంలో కాల్పులు జరిపి నరమేధం సృష్టించారు. బైసరన్ లోయ ప్రాంతంలో పర్యాటకులు ట్రెక్కింగ్



చేస్తుండగా.. ఒక్కసారి ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ ప్రాంతానికికాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకోవాలి. దీంతో పర్యాటకులు ఎటూ పారిపోలేక ప్రాణాలు కోల్పోయారు.

ఈ దాడి తమ పనే అని 'ద రెసిస్టన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ప్రకటించింది. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఈ దాడి జరిగింది. సైనికుల తరహా దుస్తుల్లో వచ్చిన టెర్రరిస్టుల గ్రూప్ పర్యాటకులపై అత్యంత సమీపం నుంచి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. రక్తమో డిన బైసరన్ లోయ పహల్గాం హిల్ స్టేషన్‌కు 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. దాడి జరిగిన వెంటనే భద్రతా దళాలు ఆ ప్రాం తాన్ని జల్లెడ పట్టాయి.సౌదీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దాడి విషయం తెలుసుకుని హోం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే కశ్మీర్‌కు వెళ్లాలని షాకు సూచించారు. దీంతో అమిత్ షా హుటాహుటిన జమ్మూకు వెళ్లి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనేక మంది ఉగ్రదాడిని ఖండిస్తూ.. బాధితులకు బాసటగా నిలిచారు.ఈ దాడి చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఈ దాడి విష యం తెలిసి ప్రధాని హుటాహుటిన తన సౌదీ పర్యటనను రద్దు చేసుకుని బయల్దేరా రు. నేడు ప్రధాని మోదీ అధ్యక్షతన క్యాబినెట్ సెక్యూరిటీ కమిటీ భేటీ జరగనుంది. ఉగ్రవాదుల అరాచకాలు ఒక్కొక్కటిగా తెలుస్తున్నాయి. కేవలం హిందువులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడ్డారని బాధితులు తెలిపారు.హిందువుల కారణంగా తమ మతం ప్రమాదంలో ఉందని ఉగ్రవాదులు పేర్కొన్నట్టు బాధితులు తెలిపారు. 'నా భర్తను చంపారు.. నన్నూ చంపే యండి. అని ఓ బాధితురాలు ఉగ్రవాదితో అనగా నేను నిన్ను చంపను వెళ్లి.. మీ మోదీ కి చెప్పుకో పో' అని అన్నట్టు ఆ బాధితురాలు వాపోయారు. ఉగ్రదాడుల తర్వాత స్థానికులు సహాయం చేసినట్టు బాధితులు పేర్కొన్నారు.2024 మే తర్వాత జమ్మూలో పర్యాటకుల మీద ఉగ్రదాడులు జరగలేదు. హైదరాబాద్‌లో ఉంటున్న మనీశ్ రంజన్ అనే వ్యక్తి కూడా ఈ ఉగ్రదాడిలో మరణించారు. మనీశ్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మూడు రోజుల కిందటే కుటుంబంతో కలిసి వెళ్లిన మనీశ్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మరణించారు.

### ఆరా తీసిన ప్రధాని మోదీ

సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధా ని మోదీ జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై హోం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేసి ఆరా తీశారు. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి పరి స్థితిని సమీక్షించాలని అమిత్‌షాకు సూచించారు.

దాడి జరిగిన వెంటనే హోం మంత్రి అమిత్‌షా ఉన్నతస్థాయి సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సమావేశానికి హోం సెక్రటరీ, ఇంటలిజెన్స్ బ్యూరో సీనియర్ అధి కారులు హాజరయ్యారు. జమ్మూకశ్మీర్ డీజీ పీ, అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ప్రధాని సూచనతో అమిత్‌షా అక్కడికి వెళ్లి.. క్షతగాత్రులను పరామర్శించారు.

### ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం: రాష్ట్రపతి

ఉగ్రదాడి దిగ్భ్రాంతిని కలిగించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. 'పర్యాటకులపై జరిగిన దాడి ఎంతో దిగ్భ్రాం తిని కలిగించింది. ఇది ఒక అమానవీయ చర్య. దీన్ని తప్పకుండా ఖండించాలి. ఈ దాడిలో ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడ్డ వారు త్వరగా కోలుకో వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

### భగవంతున్ని ప్రార్థిస్తున్నా: మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఉగ్రదాడిని ఖండించారు. 'జమ్మూలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నా. ఈ దాడిలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలు కోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా. బాధితులకు అన్ని విధాలుగా సాయం చేస్తాం. ఈ దాడి వెనుక ఎవరున్నారో వారిని వదిలే ప్రసక్తే లేదు. ఉగ్రవాదంపై మా ప్రభుత్వ పోరాటం కొనసాగుతుంది' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

### వదిలే ప్రసక్తే లేదు: అమిత్‌షా

పర్యాటకులపై దాడిని హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా ఖండించారు. 'ఈ దాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ప్రధాని మోదీకి ఘటన గురించి పూర్తిగా వివరించా. భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళ్తున్నా' అని షా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ దాడి హేయమైన చర్య అని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. 'నేను ఇది నమ్మలేకపోయా.పర్యాటకులపై దాడి హేయమైన చర్య. దాడికి పాల్పడిన వారు మానవ మృగాలు. ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. తీవ్రదిగ్భ్రాంతికి గురైనట్టు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవం తున్ని ప్రార్థించారు. విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కూడా దాడిని ఖండించారు.

### దాడిని ఖండించిన ట్రంప్, వాన్స్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిని ఖండించారు. 'ఉగ్రదాడి కలిచివేసింది. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలి. మోదీకి, భారతీయులకు మా పూర్తి మద్దతు ఉంటుంది. మీకు మా ప్రగాఢ సంతాపం' అని పేర్కొన్నారు. భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఉగ్రదాడిని ఖండించారు.

### వేదనకు గురి చేసింది: కిషన్‌రెడ్డి

ఉగ్రదాడిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 'భయంకరమైన ఉగ్రదాడిలో సామాన్య పౌరులు చనిపోవడం మనోవేదనకు గురి చేసింది. ఈ అమానవీయ చర్య ఏ మాత్రం సమర్థనీయం కాదు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

### దాడిని ఖండించిన కేసీఆర్

ఉగ్రదాడిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావు, కవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వారి కుటుంబాలకు సంతా పం ప్రకటించారు. టెర్రరిస్టులపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

### భేల్ పూరీ తింటుంటే.. చంపేశారు

'నేను నా భర్త కలిసి భేల్ పూరీ తిం టున్నాం. అంతలోనే ఓ ముష్కరుడు నా భర్త ప్రాణం తీశాడు' అని ఓ బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. బాధితుల్లో కర్ణాటకకు చెందిన వారు ఉండటం కలిచి వేసిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. విషయం తెలియగానే ఉన్నతాదికారులతో సమావేశం నిర్వహించినట్టు ఆయన వెల్లడించారు. కన్నడ బాధితులకు కర్ణాటక ప్రభుత్వం పూర్తి సహాయం చేస్తుందన్నారు.

### దాడి చేసింది మేమే..

ఈ దాడి తమ పనే అంటూ పాక్ కేంద్రంగా పని చేస్తున్న లష్కరే తోయిబా తోక సంస్థ అయిన 'ద రెసిస్టన్స్ ఫ్రంట్' తెలిపింది. ఈ ఉగ్రసంస్థ ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొత్తగా పుట్టుకొచ్చింది. ఈ సంస్థకు ఉగ్రవాది షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, బాసిత్ అహ్మద్ దార్ చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నారు. 2023లోనే కేంద్ర హోం శాఖ ఈ సంస్థను ఉగ్రసంస్థగా ప్రకటిస్తూ గెజిట్ జారీ చేసింది.

## దొంగదెబ్బతో ఆత్మస్థైర్యం దెబ్బతీయలేరు: రేవంత్‌రెడ్డి



ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులు మృతి చెందిన ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొ న్నారు. 'ఇటువంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. ఉగ్రమూకల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడిని ప్రార్థిస్తున్నా.' అని ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన సీఎం "ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు" అని స్పష్టం చేశారు.ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ సందర్భంగా దేశ ప్రజల ఐక్యతకు తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటు నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ముఖ్యమంత్రి గారు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటుకున్న హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్



హయత్ నగర్/నగర నిజం: హయత్‌నగర్ సీఐ నాగరాజు గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం నాడు సాయంత్రం ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఈ సమయంలో పర్యవేక్షణలో భాగంగా పరిసరాల్లో పెట్రోలింగ్ చేస్తూ వెళ్తున్న సీఐ నాగరాజు గౌడ్ సంఘటనను గమనించారు. ఒక్కసారిగా అప్రమత్తమైన ఆయన, ఆలస్యం చేయకుండా తన పెట్రోలింగ్ వాహనాన్ని ఆపించి, డ్రైవర్ ఏఆర్ పీసీ రామకృష్ణ సహాయంతో మహిళను వాహనంలోకి ఎక్కించి అత్యవసర చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి చేరే వరకూ మహిళకు భరోసా ఇచ్చారు. బాధితురాలి ప్రాణాలు నిలబెట్టడంలో పోలీసులు చూపిన స్పందన పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మానవతా దృష్టితో చేసిన ఈ చర్య సామాన్యులకు పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచిందంటూ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేసే వారే కాక, సమాజంలో మానవీయతను పెంపొందించే వారిగా ఉండాలని, ఈ ఘటన నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## పుట్టిన పిల్లలకు తల్లిపాలే పట్టించాలి

• మహేశ్వరం సిడిపిఓ శాంతిశ్రీ






మహేశ్వరం ఎప్రిల్ 22 (నగరనిజం) : పుట్టిన వెంటనే పసి పిల్లలకు ముర్రిపాలు పట్టించి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే అందించాలని మహేశ్వరం సిడిపిఓ శాంతిశ్రీ పేర్కొన్నారు. పోషణ పక్షం ముగింపు వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డిడబ్ల్యూ శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంతీయంగా లభించే చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించి. ఆరు నెలల తర్వాత అందించవలసిన అనుబంధ ఆహారం ప్రాముఖ్యతను తల్లులకు వివరించామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తిచేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించి ప్రైమరీ పాఠశాలకు వెళ్లేందుకు పత్రాలను అందించమని తెలిపారు. అనంతరం చిరుధాన్యాలతో తయారుచేసిన వంటలను వివిధ రకాల ఆకుకూరలను ప్రదర్శించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి సఖి సిడిపిఓ ఉమా మెడికల్ ఆఫీసర్స్ స్వరూప పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలి

• కందుకూర్ మండల్ సిపిఐ కార్యదర్శి కొమ్మగళ్ళ రాజు



మహేశ్వరం ఎప్రిల్ 22 (నగరనిజం) :దూర ప్రాంతాలకు వెళ్లే ఉపాధి హామీ కూలీలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని సిపిఐ కందుకూరు మండల కార్యదర్శి కొమ్మగళ్ళ రాజు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు అమలు పరచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. నేటి సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం ఆరు వందల రూపాయలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి





కందుకూరు,ఏప్రిల్ 22 (నగర నిజం) :గుడి మల్కాపూర్ పట్లోళ్ల ఇంద్రారెడ్డి పూల మార్కెట్లో స్వర్గీయ ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ అసోసియేషన్ చైర్మన్ బి.మహిపాల్ రెడ్డి,ఎల్ఎఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గణేష్ రెడ్డి,కనకందాద మధుసూదన్ రెడ్డి,సామ సురేందర్ రెడ్డి,కందివనం రవీందర్ గౌడ్,పాండు. కృష్ణగౌడ్,లింగారెడ్డి,జనార్దన్ రెడ్డి,రైతులు, వ్యాపారులు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. కౌకుంట్లలో.....చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో పట్లోళ్ల ఇంద్రారెడ్డి సమాధి వద్ద ఆయన కుమారులు కౌశిక్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డిలతో సామ మహేందర్ రెడ్డి కలిసి పూలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఇంద్రారెడ్డి చేసిన సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర కళను సకారం చేసుకోకుండానే ఆయన మరణం తీరనిలోటని అన్నారు.

## స్టేట్ టాపర్‌గా నిలచిన నేదునూరు మోడల్ కళాశాల విద్యార్థిని ముస్కాన్



సెకండ్ ఇయర్ విద్యార్థులు



ఫస్ట్ ఇయర్ విద్యార్థినిలు

కందుకూరు,ఏప్రిల్ 22 (నగర నిజం) : సోమవారం రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ప్రథమ,ద్వితీయ సంవత్సర కళాశాల ఫలితాలలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల నేదునూరు మోడల్ కళాశాల విద్యార్థిని ముస్కాన్ 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా నిలచిందని ఆ కళాశాల ప్రిన్సిపల్ విష్ణు ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 118 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 55 మంది ఉత్తీర్ణులైనట్టు 47% ఉత్తీర్ణత సాధించారని ఆమె పేర్కొన్నారు.ఎంపీసీ గ్రూపులో ఇంద్రకంటి అక్షిత 470 మార్కులకు గాను 455 మార్కులు,కొమ్మ గళ్ళ శివనందిని 470 మార్కులకు గాను 452,మల్లూరి సింధుజ 470 మార్కుల గానం 445 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఇందులో 34 మంది గాను 25 మంది పాస్ అయినట్టు ఆమె పేర్కొన్నారు.బిపిసిలో బోయ కావ్య 440 మార్కులకు గాను 417,ఇస్రాత్ 440 మార్కులకు గాను 391,కాట్రావత్ దివ్య 440 మార్కులకు గాను 377 మార్కులు సాధించారు.ఇందులో 37 మంది పరీక్షలు రాయగా 15 మంది ఉత్తీర్ణైనట్లు తెలిపారు. సిఈసి గ్రూపులో సభావత్ ఝాన్సీ 500 మార్కులకు 464,జంగని దివ్య 500 మార్కులకు గాను 455,ఎండి.ఆసియా బేగం 500 మార్కులకు గాను 442 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ గ్రూపులో 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 15 మంది ఉత్తీర్ణులైనట్లు ఆమె పేర్కొన్నారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 103 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 62 మంది పాసైనట్లు తెలిపారు.ఎంపీసీ గ్రూపులో పూల తేజస్విని 1000 మార్కులకు గాను 954, జాల రమ్య 1000 మార్కులకు గానూ 883, బట్టు నవ్య మార్కులకు గాను 883 మార్కులు సాధించారు.బిపిసి గ్రూపులో ముస్కాన్ 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా నిలచింది. గోపాల్ దాస్ రమ్యశ్రీ 1000 మార్కులకు గాను 987 మార్కులు,గోపాల్ దాస్ పూజిత 1000 మార్కులకు గాను 979 మార్కులు సాధించారని ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్ అశ్విని 1000 మార్కులకు గాను 902 మార్కులు ఏ.సందీప్ 1000 మార్కులకు గాను 833,అంకం అక్షిత 1000 మార్కులకు గాను 833 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాల్లో ముందు వరుసలో నిలిచారని ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,నేదునూరు ఆదర్శ కళాశాల నుండి తమ విద్యార్థిని స్టేట్ టాపర్గా నిలవడం తనకు తన ఉపాధ్యాయ బృందానికి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అలాగే విద్యార్థిని కన్న తల్లిదండ్రులు గర్వపడే విధంగా మార్కులు తెచ్చుకోవడం అభినందనీయమని ఆమె విద్యార్థిని కొనియాడారు.

# మల్లన్న స్వామి దయతో ప్రజలంతా చల్లగా ఉండాలి - చిటికెల వెంకటయ్య

- పెద్దతూప్ర లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సౌడమ్మ బోనాల జాతర
- ఘనంగా ముగిసిన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం
- సౌడమ్మ బోనాల వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య







రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(నగరనిజం ప్రతినిధి):మల్లన్న స్వామి దయతో ప్రజలంతా చల్లగా ఉండాలని పెద్దతూప్ర మాజీ సర్పంచ్, భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో అన్నదాతల కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆయన మల్లన్న స్వామిని వేడుకున్నారు.మరోవైపు పెద్దతూప్ర గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు మంగళవారం నాటితో ఘనంగా ముగిసాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల క్రితం మొదలైన ఈ జాతర బ్రహ్మోత్సవాలు మంగళవారం నాటితో ముగిసాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండువగా ముగిసాయి. ముగింపు వేడుకల్లో భాగంగా మంగళవారం నాడు స్వామి వారికి గ్రామస్తులు సామూహికంగా బోనాల సమర్పించారు. ఈ వేడుకకు స్థానిక మాజీ సర్పంచ్, భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చిటికెల వెంకటయ్య.....ప్రజలంతా చల్లగా ఉండాలని మల్లన్న స్వామిని వేడుకున్నారు. మల్లన్న స్వామి కృపతో ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, అన్నదాతలు సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని వెంకటయ్య మల్లన్న స్వామిని వేడుకున్నారు. వేడుకల్లో స్థానిక నేతలు అంకం బాలయ్య, కొండ సుదర్శన్ గౌడ్, అంకం రాములు, జి శ్రీశైలం, జి శంకరయ్య, జి కిష్టయ్య, గౌతమ్,ఏ చంద్రయ్య, శంకరయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# గూరకొండ అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- పోషణ పక్షం వారోత్సవాలు ముగిశాయని తెలియజేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత కుమారి



ఏప్రిల్ 22,(నగరనిజం ప్రతినిధి)పోషణ పక్షంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గూరకోండ గ్రామంలో మంగళవారం రోజున అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత కుమారి మాట్లాడుతూ ప్రీస్కూల్ పూర్తిచేసుకుని ఫస్ట్ క్లాస్ వెళ్లే పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగిందని తెలియజేసారు.అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు ఆకుకూరలు,గుడ్లు,పాలు లాంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర శర్మ,ఉపాధ్యాయురాలు సుజాత,అంగన్వాడి టీచర్లు మొగులమ్మ,అరుణ ఆశా వర్కర్లు,పిల్లల తల్లిదండ్రులు,గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి -చెక్కల ఎల్లయ్య ముదిరాజ్-

- ఘనంగా మాజీమంత్రి దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి వేడుకలు
- కౌకుంట్ల లోని సమాధి వద్ద ఘనంగా నివాళులర్పించిన శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్







రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(నగరనిజం ప్రతినిధి):చేవెళ్ల నియోజకవర్గంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం దివంగత మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి చేసిన సేవలు ఎనలేనివని శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఇంద్రారెడ్డి అకాల మరణం చెందిన అత్యంత బాధాకరమన్నారు. మంగళవారం నాడు దివంగత మాజీమంత్రి ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం కౌకుంట్ల లోని దివంగత ఇంద్రారెడ్డి సమాధి వద్ద ఘనంగా నివాళి అర్పించారు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్. పిలిస్తే పలికే నేతగా ఎదిగిన పట్లోళ్ల ఇంద్రారెడ్డికి ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉన్నప్పటికీ రోడ్డు ప్రమాదం రూపంలో అకాల మరణం చెందడం రాష్ట్రానికి తీరని లోటు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేవెళ్ల నియోజకవర్గం లో తిరుగులేని నేతగా ఎదిగిన ఇంద్రారెడ్డి నిరంతరం ప్రజల సేవ కోసం పరితపించే వారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇంద్రారెడ్డి లేని లోటును ఎవరూ పూడ్చలేరని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. దివంగత ఇంద్రారెడ్డి ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన ప్రకటించారు.

**• ఇంద్రారెడ్డి ఆశీస్సులతోనే రాజకీయంగా ఎదిగా -చెక్కల ఎల్లయ్య ముదిరాజ్**

దివంగత మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి ఆశీస్సులతోనే తాను రాజకీయంగా ఎదిగానని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ గర్వంగా ప్రకటించుకున్నారు. ఇంద్రారెడ్డి శిష్యుడిగా తాను రాజకీయంగా ఎదగడం తనకు ఎంతో గర్వకారణమని ఎల్లయ్య పేర్కొన్నారు.

# మార్కుల ప్రభంజనం సృష్టించి జిల్లాలో టాప్‌గా నిలిచినా సిద్ధార్థ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నగర నిజం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నాడు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థి, విద్యార్థినిలు మార్కుల ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ బోర్డు మార్చి 5 నుండి మార్చి 20 వరకు నిర్వహించిన వార్షిక పరీక్షల ఫలితాలలో మొదటి సంవత్సరాములో చాకలి స్పందన ఎం పి సి లో 470 మార్కులకి 467,బి పి సి లో 440కి గాను 435,సి ఈ సి లో 500లకి గాను 485 రాగా, రెండో సంవత్సరాములో కొత్త కాపు నవ్య ప్రణతి ఎం పి సి లో 1000 మార్కులకి 992రాగా, బి పి సి లో అఫియా మెహజబీన్ 1000కి 990రాగా,సాబా యాస్మిన్ సి ఈ సి లో 957,హారిక ఎం ఈ సి లో 956 మార్కులతో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కూర జయదేవ్, డాక్టర్ కిష్టారెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు సహకరించిన విద్యార్థులకి వారి తల్లీదండ్రులకి అదేవిదంగా అధ్యాపకుల కి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం లో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థులది ఈ విజయం అని అన్నారు.

# రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను వేగంగా పూర్తి చేయండి

- ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి,
- సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ కు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ఆదేశం రైల్వే స్టేషన్ లో ఎస్కులేటర్, ఇతర నిర్మాణాల పరిశీలన స్టేషన్ ఎదుట స్టాల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి టీ తాగిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి




ఖమ్మం: ఏప్రిల్ 22, ( నగర నిజం బ్యూరో ) ఖమ్మం: జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం పరిశీలించారు. స్టేషన్ లోపల కొత్తగా చేపట్టిన ఎస్కులేటర్ల నిర్మాణ పనుల పురోగతిని.. ఎస్ఎస్ఈ అఖిల్, సీసీఐ ఎండీ.జావిద్, ఇతర రైల్వే అధికారులు మోహన్ కుమార్, అనిల్ కుమార్ తదితరులను అడిగి తెలుసుకున్నారు.

**• ఎండాకాలం కదా జాప్యం చేయకండి**

గతంలో తాను తనిఖీ చేశానని, మార్చి కల్లా పూర్తి చేస్తామని అప్పుడు మాటిచ్చారని ఇంకా ఎందుకు పూర్తి కాలేదని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని, అసౌకర్యం కలగనివ్వొద్దని అన్నారు. ఎస్కులేటర్, ఇతర నిర్మాణ పనులను పరిశీలించారు. ఎండాకాలం కావడంతో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయని స్టేషన్ లోపల నిర్మాణాలతో ప్రయాణికులు వేచి ఉండేందుకు అసౌకర్యం చెందుతుంటారని జాప్యం లేకుండా వేగంగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు.

**• మస్త్ చాయ్**

రైల్వే స్టేషన్ ఎదుట ఓ టీ స్టాల్ వద్దకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులతో కలిసి చాయ్ తాగారు. చాయ్ అచ్చీ హై మస్త్ టీ. చాలా బాగుంది అంటూ కితాబునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు ఐఎన్టీయూ సీ నాయకులు మున్సిపల్ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.



ఖమ్మం: ఏప్రిల్ 22,( నగర నిజం బ్యూరో):ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో సోసైటీ అధ్వర్యంలో నేలకోల్పిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి,కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీసారు ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ లో వెంటవెంటనే వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి గందరగోళం పోరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నరు ఆకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలీన్లు అందుబాటులో ఉంచాలన్నారు.రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి,లారీల్లో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, కోనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్ ఆన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు .అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,సోసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య,పసుపులేటి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన అర్వపల్లి యువ నాగశ్రీ



ఖమ్మం/ ఏప్రిల్ 22, ( నగర నిజం బ్యూరో )ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అర్వపల్లి నగేష్, శ్రీలక్ష్మి ల కుమార్తె యువ నాగశ్రీ అత్యున్నతమైన ప్రతిభ కనపరిచారు. నాగశ్రీ ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు 953 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. స్థానిక ఎస్ ఆర్ కాలేజ్, రోటరీ నగర్ లో విద్యను అభ్యసించిన నాగశ్రీ ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో 470 కి 463 మార్కులు సాధించి, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం లో మొత్తం 953 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచిన అరవపల్లి యువ నాగశ్రీని పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# రాష్ట్రస్థాయి ర్యాంకులో మెరిసిన ఏసిఆర్ ఇంటర్ విద్యార్థులు














వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నగరనిజం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఏసిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంలో ప్రతిభ చాటారని కళాశాల కార్యదర్శి ఏ ప్రమీల చంద్రశేఖర్ తెలిపారు.ఎంపీసీ ఫస్ట్ ఇయర్ 468/470 దీపిక, బైపీసీ ఫస్ట్ ఇయర్425/440 సాదియా,424/440 సుమయ జహన్,424/440 ఎండి ఇలియాస్,ఎంపీసీ సెకండ్ ఇయర్ 987/1000 ఇందు,బైపీసీ సెకండ్ ఇయర్994/1000 కీర్తికళాశాల కార్యదర్శి ఏ ప్రమీల చంద్రశేఖర్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లదండ్రులను అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# విలియం షేక్స్పియర్ ఎక్సైన్సీ అవార్డు 2025కు డాక్టర్ సంగీత ఎంపిక



హైదరాబాద్ ఏప్రిల్ 22 (నగర నిజం న్యూస్ ) ప్రముఖ ఆంగ్ల భాష నిపుణురాలు,విద్యావేత్త, సాహితీవేత్త సెయింట్ జోసెఫ్ డిగ్రీ మరియు పీజీ కళాశాల కింగ్ కోటి ఆంగ్లభాష విభాగం అధినేత హెచ్ ఓ డి డాక్టర్ ఏ. సంగీత ను ఈ ఏడాది విలియం షేక్స్పియర్ ఎక్సైన్సీ అవార్డు 20 25 ను ఎంపిక చేసినట్టు వికాస చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె రామ్ గోపాల్ రెడ్డి నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే అవార్డు ప్రపంచ ఆంగ్ల భాష దినోత్సవం సందర్భంగా మరియు విలియం షేక్స్పియర్ జయంతిని పురస్కరించుకొని ఈ అవార్డును ఈనెల బుధవారం 23వ తేదీన కింగ్ కోటి లోని సెంట్ జోసెఫ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈ అవార్డు ప్రధానం చేస్తామన్నారు. ప్రముఖ ఆంగ్ల విద్యావేత్త, ఉపన్యాసకురాలు, సాహితీవేత్త డాక్టర్ సంగీత మోత్కూర్ కింగ్ కోటిలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఆంగ్లభాష విభాగం అధిపతిగా 21 సంవత్సరాలుగా అందరి మన్నలను పొంది, ఆంగ్లభాష అభివృద్ధికై పనిచేస్తున్నారు. డిగ్రీ పీజీ విద్యార్థులకు ఆంగ్లభాష నైపుణ్యాన్ని ప్రోత్సహించడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, స్టాఫ్ స్కిల్స్, బోధన ప్రొఫైల్స్ ను రూపొందించడం మరియు అమలు చేయడం ఆమె అభిరుచి. డాక్టర్ సంగీత యుజిసి స్టాఫ్ రిఫ్రెషర్ కోర్స్ కోసం షెడ్యూల్ రూపకల్పన, అకాడమిక్ స్టాఫ్ కాలేజ్ ఉస్మానియా యూనివర్సిటీలో ఇంగ్లీష్ ఫౌండేషన్ లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్, తెలంగాణ పోలీసుల కోసం కమ్యూనికేషన్ మరియు రిపోర్టింగ్ రైటింగ్ లో ఎన్నో శిక్షణ తరగతులు నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు. నిజాం కళాశాల నుండి ఇంగ్లీష్ లిటరేచర్, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎమ్మే ఇంగ్లీష్, మరియు పీహెచ్డీ పట్టా పొందారు. డాక్టర్ సంగీత ఆంగ్ల సాహిత్య కమ్యూనికేషన్ ఇంగ్లీష్ మరియు టీచింగ్ పై పరిశోధనల పత్రాలను సమర్పించి ప్రచురించింది. ఈ సందర్భంగా తెలంగాణ మేధాలు ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ డాక్టర్ సంగీతకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాయికోడ్ మండల విద్యాధికారి పదవీ విరమణ మహోత్సవం



(నగరనిజం)22 ఏప్రిల్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలో గల నాగ్వార్ గ్రామ శివారులోని పట్లోళ్ల ఫంక్షన్ హాల్ లో రాయికోడ్ మండల విద్యాధికారి గా విధులు నిర్వహించి అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న అంజయ్య పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన డిఈఓ జిల్లా స్థాయి మరియు మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు అంజయ్య దంపతులను శాలువా పూలమాలల తో సన్మానించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ వెంకటేశ్వర్లు, డీసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మాజీ జెడ్ పి టి సి సభ్యుడు మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడిగా అంజయ్య సుమారు 36 సంవత్సరాలు పనిచేసి అనంతరం మండల విద్యాధికారిగా సుమారు సంవత్సరం కాలం పాటు సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారన్నారు. ఎక్కడ పనిచేసిన వారు అంకితభావంతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారాని కొనియాడారు. వారి ఉద్యోగ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి రిటైర్మెంట్ జీవితము సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాస్వరజ్ పాటిల్, సుభాష్ పాటిల్, శాంతకుమార్ పాటిల్, మహంకాళి, పండరీ, శ్రీకాంత్ రాజ్ కుమార్, మక్సూద్, విఠల్ రెడ్డి, నవీన్, ప్రవీణ్ పాటిల్, లక్ష్మణ్, క్రిష్ణ, ప్రసాద్, తుకారం, నడిమీదొడ్డి రాజు, పాండు, ప్రవీణ్, శేఖర్, ఫషియోద్దిన్, సల్లవుద్దీన్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు బలమైన పోరాటాలకు సిద్ధం కావాలి - ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

- శంషాబాద్ ఎలైట్ హెూటల్ వేదికగా ముగిసిన భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలు
- ముగింపు సభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ సత్యం





రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(నగరనిజం ప్రతినిధి):సుదీర్ఘంగా పెండింగ్ లో ఉన్న డిమాండ్ల సాధన కోసం కార్మికులు బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం కార్మికులకు పిలుపునిచ్చారు. పాలకుల మెడలు వంచాలంటే పోరాటాలే శరణ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎలైట్ హెూటల్ వేదికగా మంగళవారం నాడు ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలు ఘనంగా ముగిశాయి. ముగింపు సభలకు కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఎమ్మెల్సీ నెలికంటి సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ సత్యం కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారానికి శంషాబాద్ మహాసభ నాంది కావాలని అభిప్రాయపడ్డారు. కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ప్రజలపై పన్నుల భారం మోపుతూ కార్పొరేట్ దిగ్గజాలకు దోచిపెడుతోందని సత్యం ఆరోపించారు. గడిచిన పదేళ్ల మోడీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయని, విపరీతంగా పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణలో మోడీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువులకు తోడు మోడీ ప్రభుత్వం ఎడాపెడా పన్ను పోట్లతో సామాన్యుడి నడ్డి విరుస్తోందని ఎమ్మెల్సీ సత్యం దుయ్యబట్టారు. అధికారమే పరమావధిగా పెట్టుకుని కులం పేరుతో, మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన భారతీయ జనతా పార్టీ నేతల పై విరుచుకుపడ్డారు. పన్ను పోట్లు, ధరల పెరుగుదల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి మోడీ ప్రభుత్వం దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులను సీబీఐ, ఈడి కేసులతో భయపెడుతూ కక్ష సాధింపులకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. రెక్కలు ముక్కలు చేసుకుని అద్దాల మేడలు నిర్మించే భవన నిర్మాణ కార్మికులకు కనీసం నివసించేందుకు గూడు కూడా సరిగ్గా లేదని ఎమ్మెల్సీ సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో కార్మికులు తమ కోరికల సాధన కోసం బలమైన పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులను పోరాటాల వైపు నడిపించడానికి నాయకులు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. శంషాబాద్ వద్ద నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు భవిష్యత్తులో కార్మికులు చేపట్టే పోరాటాలకు నాంది కావాలని ఎమ్మెల్సీ సత్యం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ,పల్లా దేవేందర్ రెడ్డి, గన్నార రమేష్, ప్రవీణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు దత్తు నాయక్, కే చందు యాదవ్, ఎస్ మల్లేష్, వడ్ల సత్యనారాయణ, హరి సింగ్ నాయక్, దాసరి ప్రసాద్, కే నరసింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి,సీపీఐ శంషాబాద్ మండల అధ్యక్షుడు నర్రా గిరి, అన్నెపు ప్రభు తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీ ఆజాది ఉద్యమానికి జీవం బత్తుల సిద్దేశ్వర్ ఆమరణ నిరహార దీక్ష

- కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి బిల్ వర్మ చొరవతో దీక్ష విరమణ
- దేశ వ్యాప్తంగా కుల గణన కోసం 22 రోజులుగా బత్తుల సిద్దేశ్వర్ ఆమరణ నిరహార దీక్ష
- కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కుల గణన చేపట్టాలి
- ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ కన్వీనర్ ఆళ్ళ రామకృష్ణ డిమాండ్




న్యూ డిల్లీ ఏప్రిల్ 22 (నగర నిజం న్యూస్ ) బీసీ ఆజాది ఉద్యమానికి జీవం పోసిన బత్తుల సిద్దేశ్వర్ నేడు ఆమరణ నిరహార దీక్ష విరమించారు. కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి బిల్ వర్మ చొరవతో దీక్ష విరమణ గావించారు. దేశ వ్యాప్తంగా కుల గణన కోసం 22 రోజులుగా బత్తుల సిద్దేశ్వర్ ఆమరణ నిరహార దీక్ష చేపట్టారు. బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను మద్దతు కోరిన బృందం, దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోకసభ స్పీకర్, కేంద్ర హెూం మంత్రి, న్యాయశాఖ మంత్రి, సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి, బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా లేఖలు సమరపించారు. పార్లమెంటరీ ఓబీసీ స్టాడింగ్ కమిటీ ఎంపీలకు జక్కని సంజయ్ బృందం వినతి పత్రాలు సమర్పించారు. బత్తుల సిద్దేశ్వర్ చేసిన ఆమరణ దీక్షపై కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి బిల్ వర్మ తో చర్చలు చేసిన జక్కని సంజయ్ బృందం జరిపిన చర్చల నేపద్యం లో దీక్ష విరమించాలని మంత్రి కోరడం తో సిద్దేశ్వర్ దీక్ష విరమించారు. ఈ సందర్బంగా– ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ కన్వీనర్ ఆళ్ళ రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల దేశ వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరిఉంచారు.బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ . దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించబడిన బీసీ బిల్లులను పార్లమెంట్లో ఆమోదింపజేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్తో ఢిల్లీ వేదికగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా సుదీర్ఘంగా పోరాటాలు జరిగాయి, గత మాసం 3వ తేదీన బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలోని బృందం ఢిల్లి చేరుకొని అన్ని పార్టీల కార్యాలయాల్లో తిరుగుతూ మద్దతును కోరుతూ సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్, జనతా దళ్ యునైటెడ్ నాయకులు తేజస్వి యాదవ్, డీఎంకే నాయకులు ఉదయనిధి స్టాలిన్,నాయకులు పీ. విల్సన్, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షులు కెప్టెన్ అజయ్ యాదవ్, నూతన అధ్యక్షులు అనిల్ జై హింద్ యాదవ్, బీఎస్పీ జాతీయ కో ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్, కాంగ్రెస్ పార్టీ జాతీయ కేసీసీ విభాగం జాతియ అధ్యక్షులు మాజీ ఎంపీ మాజీ ఐఆర్ఎస్ ఉదిత్ రాజు, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, ఢిల్లి మాజీ హెూమ్ మంత్రి సౌరవ్ భరద్వాజ్, ప్రొఫెసర్స్ సూరజ్ మాండల్, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎం ఏ బేబీ, రాఘవులు, అరుణ్ కుమార్, ప్రొఫెసర్ సందీప్ యాదవ్, సునీల్ సర్దార్, జాతీయ కార్యదర్శి మహేష్ కుమార్ యాదవ్, ఆజాద్ సమాజ్ పార్టీ అధ్యక్షులు అడ్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్, టాక్సీ ఆటో అసోసియేషన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు రవి రాథోడ్ వినతులు చేశారు.వారితో పాటు అల్ ఇండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ, బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు ఛాపర్తి కుమార్ గాడ్గే, అంబేద్కర్ ఆజాది సంఘం అధ్యక్షులు కొంగర నరహరి, బత్తుల రామ నరసయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో నేతల తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు సీపీఐ నాయకులు నారాయణ, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండ సురేఖ , పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు కే.ఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజ్ రవిచంద్ర, అనిల్ కుమార్ యాదవ్, ఆర్ కృష్ణయ్య , వద్దిరాజు రవిచంద్ర, ఈటెల రాజేందర్, కలిశెట్టి అప్పల నాయుడు, బీద మస్తాన్ రావు, విపులు ఆది శ్రీనివాస్, బిర్లా ఐలయ్య, ఎంఎల్ఏలు మక్కన్ సింగ్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీలు కోదండరాం, దాసోజు శ్రవణ్, అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, అజీజ్ పాషా, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ అల్ల రామకృష్ణ, ప్రొఫెసర్స్ సూరజ్ మాండల్, సందీప్ యాదవ్, సునీల్ సర్దార్ లు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ కన్వీనర్ ఆళ్ల రామకృష్ణ, బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ లు సిద్దేశ్వర పటేల్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష వివరింప చేశారు.

# సంగీత విభావరిలో పోటీల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన క్వీన్సీ రత్న




హైదరాబాద్ ఏప్రిల్ 22 (నగర నిజం న్యూస్ )భారత సంగీత చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టాన్ని కె. క్విన్సీ రత్న అద్భుతమైన ఘట్టాన్ని సాధించారు. హల్లేల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు ఆగస్టిన్ డి. వేణుగోపాల్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సంగీత విభావరిలో, కేవలం ఒక గంట వ్యవధిలో 1,046 కీబోర్డ్ వాయిద్యం వాయిస్తున్న వీడియోలు ఇన్స్టాగ్రామ్కి అప్లోడ్ చేసిన అరుదైన అవకాశాన్ని దక్కించుకుంది.ఈ అరుదైన ఘనత ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ నగరంలో నమోదు కావడం గర్వకారణమైన విషయం. సంగీతంలో ఉన్న ప్రావీణ్యత,సామర్థ్యాన్ని అలాగే డిజిటల్ సమన్వయాన్ని చాటి చెప్పే విశేష సందర్భంగా ఈ ఘటన నిలిచింది.ఈ రికార్డు "ఒక గంటలో అత్యధిక మంది కీబోర్డ్ వాయిద్యం వాయిస్తున్న వీడియోలు ఇన్స్టాగ్రామ్లో అప్లోడ్ చేసిన గరిష్ట సంఖ్య" కావడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్"గుర్తింపు పొందింది. ఇది సరైన ప్రణాళిక, సమయపాలన తో సాధ్యమే అత్యంత క్లిష్టమైన పని.దేశవ్యాప్తంగా ఉన్న సంగీతాభిమానులు ఈ వీడియో పట్ల అత్యంత ఆసక్తి కనబర్చారు.ఈ పోటీల్లో పాల్గొన్న కె. క్విన్సీ రత్న గారు యువ సంగీత ప్రపంచంలో ఒక నిష్ణాతులైన యువతిగా సంగీత ప్రపంచానికి ఒక గొప్ప ఖ్యాతిని చూపిన వ్యతిగా నిలిచారు.ఈ సందర్భంగా ఆగస్టిన్ డి వేణుగోపాల్ గారు మాట్లాడుతూ, "ఇది భారతదేశం యొక్క సంగీత భక్తికి ఓ గౌరవార్థం. దేశవ్యాప్తంగా నైపుణ్యాన్ని పంచుకున్న ప్రతి ఒక్కరికి ఇది ఒక గర్వకారణం" అని అన్నారు.ఇది సోషల్ మీడియా శక్తిని, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో కీలకం కానుందన్నారు . ఈ రికార్డులో భాగమవడం ద్వారా కె. క్విన్సీ రత్న గారు తమ కళా ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పారనీ పేర్కొన్నారు.ఈ తల్లిదండ్రులు కిషోర్ , ప్రగతి లు తమ కూతురు ఇలా విశేష ప్రతిభ కనబరచడం వల్ల సంతోషం వ్యక్తం చేశారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పోప్ ఫ్రాన్సిస్ మరణం మానవాళికి తీరని లోటు

● తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్



హైదరాబాద్ ఏప్రిల్ 22 (నగర నిజం న్యూస్ )పోప్ ఫ్రాన్సిస్ మరణం రోమన్ కాథలిక్ చర్చికి విషాదకరమైన వార్త అని, మానవాళికి తీరని లోటని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల దీపక్ జాన్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.పోప్ ఫ్రాన్సిస్ గొప్ప విశ్వాసం, వినయం మరియు కరుణ కలిగిన వ్యక్తి. కాథలిక్ చర్చికి మరియు ప్రపంచానికి పోప్ ఫ్రాన్సిస్ అందించిన అద్భుతమైన నాయకత్వానని అందించారని పేర్కొన్నారు.తన పాపసీ కాలంలో, సువార్త ప్రచారం, న్యాయం, దయ, ప్రేమ మరియు సయోధ్యను చూపించడానికి ఆయన పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ నిరంతరం లోతైన నిబద్ధతను ప్రదర్శించారని కొనియాడారు. ఆయన మాటలు మరియు చర్యలు లక్షలాది మంది హృదయాలను తాకాయని,, క్రైస్తవ విభజనల సరిహద్దులను అధిగమించాయి మరియు మరింత న్యాయమైన మరియు కరుణామయమైన ప్రపంచాన్ని సాధించడంలో అన్ని మతాల ప్రజలు చేతులు కలపడానికి ప్రేరేపించాయని పేర్కొన్నారు.పేదలు, శరణార్థులు మరియు దుర్బల వర్గాల దుస్థితి పట్ల దివంగత పోప్ యొక్క అచంచలమైన అంకితభావం మనందరికీ స్ఫూర్తినిచ్చింది. పోప్ ఫ్రాన్సిస్ అవిశ్రాంతంగా మతాంతర సంభాషణ , శాంతిని ప్రోత్సహించారు, అణగారిన వారి పక్షాన నిలిచారు. మత స్వేచ్ఛ, ఆలోచనా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ మరియు ఇతరుల అభిప్రాయాలను గౌరవించకుండా శాంతి ఉండదని ఆయన నిజంగా విశ్వసించారు. "ఆందోళన కలిగించే" యూదు వ్యతిరేకతను మరియు గాజా %డ% ఉక్రెయిన్ "దుర్భరమైన" పరిస్థితిని కూడా ఆయన ఖండించారన్నారు.పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ చర్చిని ఆధునిక ప్రపంచానికి తెరవడానికి ప్రయత్నిస్తున్నట్లు విస్తృతంగా చూడబడ్డారు. మహిళలు మరియు సామాన్యుల గొంతును నిర్ణయం తీసుకునే ప్రక్రియలలో చేర్చడం ద్వారా చర్చి నిర్మాణాలను పునరుద్ధరించడం ఆయన పాపసీకి ఒక నిర్వచనాత్మక గుర్తని దీపక్ జాన్ తన సంతాప సందేశం లో పేర్కొన్నారు.

# గుట్ట టాస్కా జోరు - గ్రామాల్లో ప్రచార హోరు

● వృద్ధులకు చట్ట సంరక్షణ : ఏసిపి రమేష్ కుమార్
● బాధ్యతలపై అవగాహన: ఎంపిడిఓ నవీన్ కుమార్
● తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే : మాజీ ఎంపీపి: చీర శ్రీశైలం
● అవగాహనతోనే చైతన్యం: గుట్ట డిటి సత్యం
● వృద్ధులకు అండగా గుట్ట టాస్కా: అధ్యక్ష కార్యదర్శులు జయమోహన చార్య, చక్రపాణి





యాదగిరిగుట్ట, ఏప్రిల్ 22 (నగరనిజం న్యూస్ ) : వయో వృద్ధుల సంరక్షణపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాల అమలు, అవగాహనపై యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) చేపట్టిన ప్రచార జోరుతో గ్రామాల్లో మంచి స్పందన కనిపిస్తోంది. యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్, ఎమ్మార్వో, ఎంపీడీఓ కార్యాలయాల్లో మండల టాస్కా అధ్యక్షకార్యదర్శులు ముదుంబై జయమోహనా చార్య, పులగం చక్రపాణి నేతృత్వంలో చేపట్టిన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాల్లో అధి కారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులనుంచి మంచి స్పందన కనిపించింది.

**వృద్ధులకు చట్ట సంరక్షణ: ఏసిపి రమేష్ కుమార్**

వయో వృద్ధుల సంరక్షణపై పిల్లలు నిర్లక్ష్యం చేయడం తగదని, అన్యాయం జరిగితే పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఏసిపి పి రమేష్ కుమార్ సీనియర్ సిటిజన్స్ కు సూచించారు. వృద్ధుల సంరక్షణపై జిల్లా పోలీసు అధికారులు ఇప్పటికే సూచనలు జారీ చేశారని అన్నారు. టాస్కా ప్రచార పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.

**బాధ్యతలపై అవగాహన: ఎంపీడీఓ నవీన్ కుమార్**

మండల టాస్కా చేపట్టిన ప్రచారంతో వృద్ధుల సంరక్షణపై మంచి అవగాహన ఏర్పడు తుందని మండల ఎంపీడీఓ నవీన్ కుమార్ అన్నారు. టాస్కా ప్రచార కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. టాస్కా కమిటీ కృషిని ఆయన అభినందించారు.

**పోషణ బాధ్యత పిల్లలదే : మాజీ ఎంపీపి చీర శ్రీశైలం**

కుటుంబం కోసం అహర్నిశలు కృషి చేసి వృద్ధాప్యం లో ఉన్న తల్లిదండ్రులను పోషించే బాధ్యత సంపూర్ణంగా పిల్లలదేనని మాజీ ఎంపీపి చీర శ్రీశైలం అన్నారు. ప్రచార పోస్టర్ ఆవిష్కరణ లో ఆయన పాల్గొంటూ వృద్ధుల సంరక్షణ, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టు బడి వుందన్నారు. వృద్ధులకు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.

**ప్రచారంతో నే అవగాహన: డిటి సత్యం**

ప్రచార కార్యక్రమంతో సమాజంలో అవగాహన పెరుగు తుందని యాదగిరిగుట్ట మండల డిప్యూటీ తహసీల్దార్ సత్యం అన్నారు. కార్యాలయం ఆవరణలో టాస్కా పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.

**జోరుగా సభ్యత్వాలు: జయమోహనా చార్య, చక్రపాణి**

మండలంలోని ప్రతి గ్రామంలో వయో వృద్ధులను సభ్యులుగా చేర్పించేందుకు యాదగిరిగుట్ట టాస్కా చేపట్టిన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంచి స్పందన కనిపిస్తోందని మండల టాస్కా అధ్యక్ష కార్యదర్శులు ముదుంబై జయమోహనా చార్య, పులగం చక్రపాణి ఆనందం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో టాస్కా సంక్షేమ భవన నిర్మాణం కోసం అందరూ సంపూర్ణ సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాల్లో టాస్కా నాయకులు, సభ్యులు డాక్టర్ రాగి సహదేవ్,ఎం నరసింహారెడ్డి, పులుగం బాలరాజు, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, పన్నగేశ్వర్ రావు, కె మల్లారెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను ఉల్లంఘించి ప్రజలను దోపిడీ చేస్తున్న వైద్య సంస్థలపై చర్యలు కోండి

## నేటి ముఖ్యమంత్రి - మంత్రులు చర్య తీసుకోగలరా..?

## పెట్టుబడుల కోసం విదేశాలు తిరగడం ఎందుకు..?

## అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు ఎందుకు..?

## మథర్ హెల్పింగ్ హ్యాండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ గాలి సంపత్ యాదవ్ డిమాండ్



మేడ్చల్ ఏప్రిల్ 22 (నగర నిజం న్యూస్ ) నిబంధనలను ఉల్లంఘించి ప్రజలను దోపిడీ చేస్తున్న వైద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని మథర్ హెల్పింగ్ హ్యాండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ గాలి సంపత్ యాదవ్ డిమాండ్ చేశారు. పెట్టుబడుల కోసం విదేశాలు తిరగడం ఎందుకు..? అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు ఎందుకు..? పట్టుకోండి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాలో జమవుతాయన్నారు.అపోలో ఆసుపత్రికి 1981లో జీవో నెంబర్ 517 ద్వారా 30 ఎకరాల భూమిని కేటాయించటం జరిగింది ఈ భూమి ఇప్పుడు మూడు వేల కోట్ల రూపాయలు ఉంటుంది... అందులో అప్పటి ప్రభుత్వము ఒక నిబంధన విధించింది తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు 15% ఆసుపత్రిలో బెడ్లను కేటాయించాలి ఉచితంగా వైద్య సేవలు అందించాలి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా....ఈ నిబంధనను అపోలో ఆసుపత్రి ఉల్లంఘించి దోపిడీ చేస్తుంది, సుమారు 44 సంవత్సరాల నుండి కొన్ని వేలకోట్ల రూపాయలు దోపిడీ చేయడం జరిగింది వాళ్ళు దోపిడీ చేసినటువంటి రూపాయలలో 15% ఈ నిబంధన ఉల్లంఘించినందుకు వారి నుండి ప్రభుత్వం కలెక్షన్ చేసుకోవచ్చు కొన్ని వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాలో జమవుతాయి, ఈఆసుపత్రిసంవత్సరానికి సుమారు రెండువేల కోట్ల నుంచి 18 వేల కోట్ల వ్యాపారం చేస్తుంది,బసవతారకం హాస్పిటల్. ఈ హాస్పిటల్ కు 1989లో జీవో ఎంఎస్ నెంబర్ 4 34 ప్రకారము 8 ఎకరాల భూమిని కేటాయించటం జరిగింది ఈ భూమి ఇప్పుడు 1000 కోట్లు ఉంటుంది, అప్పటి ప్రభుత్వము ఈ జీవోలో ఒక నిబంధన పెట్టింది అది ఏమిటంటే 25% పేద ప్రజలకు ఉచితంగా బెడ్లు కేటాయించాలి ట్రీట్మెంట్ చేయాలి కానీ! బసవతారకం ఆస్పత్రి ఆ నిబంధనను ఉల్లంఘిస్తూ ఉంది ఈ ఆసుపత్రి కూడా సంవత్సరానికి వేల కోట్ల వ్యాపారం చేస్తున్నది, వీరి నుండి వీరు సంపాదించిన దాంట్లో 25% ప్రభుత్వము రికవరీ చేయొచ్చు... భూమైన గుంజుకోవచ్చు కదా! హైడ్రాను పంపియ్యాలి ప్రభుత్వము ప్రభుత్వ భూమిని కాపాడాలి,ఎల్ఆర్ఎస్ పేరుతో పేద మధ్యతరగతి ప్రజల దగ్గర లక్షల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు కదా!! వీళ్ళ దగ్గర వసూలు చేయడం మీకు సాధ్యపడుతుందా?? తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రజలారా ఈ ఆస్పత్రులను అడగండి, నిలదీయండి, మీకు ఉచితంగా ట్రీట్మెంట్ చేయాలని. గాలి సంపత్ యాదవ్ పేర్కొన్నారు.ం

# సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలి

● అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్







వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నగర నిజం :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఉన్నతాధికారులతో కలిసి రెవెన్యూ , గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూభారతి, ఇందిరమ్మ ఇల్లు, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, గృహ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా ముందుగా అతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సిఫార్సు జాబితాలను పరిగణలోకి తీసుకొని ఎమ్మెల్యేల ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక ఉండాలని అధికారులకు సూచించారు. భూముల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ, రికార్డుల్లో మార్పులు చేర్పులు వంటి తదితర సేవలపై అధికారులు దృష్టి సారించి, భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు.ఏప్రిల్ నెలాఖరు వరకు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు అవకాశం ఉన్నందున ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, హౌసింగ్ ఇఇ కృష్ణయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విజయ డంకా మోగించిన విశ్రా కళాశాల విద్యార్థులు..

● జెఈఈ మెయిన్స్ లోను ఉత్తమ ఫలితాలు..







బడంగ్పేట్ ఏప్రిల్ 22 (నగర నిజం)తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో విశ్రా జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించి విజయ దంకా మోగించారని కళాశాల డైరెక్టర్ దొర్బల హరిహరనాథ శర్మ తెలిపారు. అంతేకాకుండా తమ కళాశాలలోను మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆకుల ఐశ్వర్య 466/470,దొర్బల హృషికేశ, ఆకుల శ్రావ్య, ఇందిరా పానీగ్రహీ 464/470, నర్సగళ్ల తాణ్మయి 462,పిచ్చిక సాయి దీపికా, కంభం జాన్వావి 460/470, బైపిసి విభాగంలో ఎన్ సాయి తేజస్విని, సామ ముగ్ధారెడ్డి 436/440,బి గాయత్రి 434/440,సిఎచ్ మేథాకృష్ణ 433/440, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి శృతి 990/1000, శ్రీ మైనిమ 985/1000,కె రితికా రెడ్డి, నీతూ కుమారి, చట్టి తేజశ్రీ 983/1000,నాగశైనా 982/1000,అజితేష్ 981/1000,కె శేషాంక్ గుప్తా 980/1000 విద్యార్థిని విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణతతో ఏ గ్రేడ్ మార్కులు సాధించటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉన్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాలలో అభినందించి సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రశంసిస్తూ అభినందించారు. . తెలిపారు.దానితోపాటు జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఇంత ఉత్తమ ఫలితాలు సాధించటం గొప్ప విషయం అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఎం సూర్య కిరణ్ 2435,డి విశాల్ 4620,ఎస్ ఆర్ బాలాజీ 5518,ఎన్ శివ 7444,ఆర్ అక్షయ 8570,ఎల్ వర్షిత 9226,కె మోహన్ 10271,వి శరద్ వల్లభ 13531,బి వినయ్ కుమార్ 15405,లక్ష్మి నారాయణ 15460,అజితేజ్ 15638,అభిలాష్ 16567,నీతూ కుమారి 20542,నవ్యశ్రీ 34994 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. మా కళాశాలలో 125 మందిలో 14ర్యాంకులు రావడానికి కృషిలో భాగమైన ప్రిన్సిపల్, అధ్యాపకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. జాతీయ సగటులో 4.06శాతం కాగా విశ్రా కళాశాల 9.6శాతం కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఫలితాలు రావడానికి కారణమైన అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు అయ్యే వరకు ఏఐటీయూసీ పోరాటాలు - రాష్ట్ర కార్యదర్శి ఎస్ బాలరాజు

● శంషాబాద్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్
● మే 28న తలపెట్టిన సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని బాలరాజు పిలుపు





రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(నగరనిజం ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు అయ్యే వరకు ఏఐటీయూసీ పోరాటాలు కొనసాగిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు ప్రకటించారు. లేబర్ కోడ్ నిబంధనలు ఎత్తివేసే వరకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. మరోవైపు హక్కులు, కోర్కెల సాధన కోసం మే 28న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పాటు కార్మికుల కృషి చేయాలని బాలరాజు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఎలైట్ హోటల్ వేదికగా గత రెండు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంఘం 4వ మహాసభలకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన బాలరాజు.... కేంద్ర ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. కార్మికుల హక్కులను హరించేలా ప్రభుత్వం తీసుకొచ్చిన 4 కార్మిక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని బాలరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోరుతూ మే 28న దేశవ్యాప్తంగా సార్వత్రిక పిలుపునిచ్చినట్లు ఆయన వెల్లడించారు. సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులతో పాటు కార్మికులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగంలో కార్మికుల ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేపడతామని ప్రకటించారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా లేబర్ అడ్డాల వద్ద కనీసం కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బాలరాజు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం భవన నిర్మాణ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల అధ్యక్ష వర్గం సభ్యులు పల్లా దేవేందర్ రెడ్డి, గన్నారపు రమేష్, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన బాలరాజు వ్యక్తం చేశారు. ఈ మహాసభ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ నివేదికను సభలో ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉద్యాన రత్నాకర్ రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు సామిడి శేఖర్ రెడ్డి, దత్తు నాయక్, జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్, ఎస్ మల్లేష్, వడ్ల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయక్, కన్య గారి నరసింహారెడ్డి, దాసరి ప్రసాద్, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి, అన్నెపు ప్రభు తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరనిజం



# పోషణ లోపం ఉన్న పిల్లలకు పోషక ఆహారం అందించాలి

- **పోషణపక్షం ఆరోగ్యం ముగింపు వారోత్సవాలలో పాల్గొన్న స్పీకర్, ఎంపీ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నగర నిజం :పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషక ఆహారంను అందించేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించే పోషణాపక్షం ఆరోగ్య ముగింపు ఉత్సవాల్లో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదుచేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే విధంగా అవగాహన కల్పించాలన్నారు.పోషణ పక్షంలో భాగంగా ముఖ్యంగా మొదటి 1000 రోజుల పిల్లల ఆరోగ్య ప్రాముఖ్యతపై తెలియజేయాలని తెలిపారు. పోషణ ట్రాకర్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా లబ్దిదారులకు సూచించి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పిల్లల్లోఊబకాయాన్ని తగ్గించే విధంగా జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా పిల్లలు, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఈ ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవసరాలను ఆహార పదార్థాల శక్తి , ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచాలని స్పీకర్ అధికారులు సూచించారు. ఈ ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యకలాపాల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ప్రశంసా పత్రాలను స్పీకర్ అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు అంగన్వాడీలలో అందించే పోషక ఆహార పదార్థాలను తయారుచేసి స్టాళ్ల ద్వారా ప్రదర్శించారు. వీటిని పరిశీలించిన సభాపతి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అదటపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఇంచార్జ్ డిడబ్ల్యుఓ జయసుధ, సిడిపిఓలు రజిత, వెంకటేశ్వరమ్మ, కాంతారావు, మెహరున్నీసా బేగం, ప్రవీణ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల







బడంగ్పేట్ ఏప్రిల్ 22 (నగర నిజం) : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో బాలాపూర్ 'ఎక్స్' రోడ్డులోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు తిరుగులేని విజయాన్ని సాధించారు. "మేమే నెం.1" అనే నినాదాన్ని నిజం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా విశేషమైన ఫలితాలు నమోదు చేశారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఎమ్.పి.సి గ్రూపులో ఏ. అక్షిత, ఏ. దీపక్, సి. దినేష్ అనే విద్యార్థులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచారు. అలాగే పి. జెష్నా, బి. గోపాల కృష్ణ రాష్ట్ర మూడో స్థానంలో నిలిచారు. యు. సృజన, ఎ. దేవి ప్రియా, ఎస్. జితిన్, పి. మనికంఠ్ రెడ్డి 465 మార్కులతో నాలుగో స్థానం పొందారు. 460కి పైగా మార్కులు పొందిన విద్యార్థుల సంఖ్య 42కి పైగా ఉంది.బైపీసీ గ్రూపులో బి. ప్రణతి 440కి గాను 435 మార్కులు సాధించి రాష్ట్ర మూడో స్థానాన్ని పొందింది. జూనియర్ ఇంటర్ సీఈసీ గ్రూపులో కె. లావణ్య 500కి గాను 490 మార్కులు సాధించింది.సీనియర్ ఇంటర్ బైపీసీ గ్రూపులో కె. సౌమ్య 1000కి గాను 993 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్గా నిలిచింది. ఎమ్.పి.సి గ్రూపులో అద్వైత్, రతన్ చంద్ 991 మార్కులతో రాష్ట్ర స్థాయి టాపర్స్గా నిలిచారు.ఈ విజయాల నేపథ్యంలో కళాశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు రవికుమార్, తిప్పర్తి నరసింహారెడ్డి విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. అలాగే ఫలితాల సాధనలో కృషి చేసిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని ప్రశంసించారు.

# హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు కళావతి పదవీ విరమణ




మొయినాబాద్,22(నగర నిజం): ఉద్యోగ రిత్య పదవీ విరమణ సహజమేనని విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను పిల్లలు ఎన్నడు మరచిపోలేరని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, ఎస్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యూ.పోచయ్యలు అన్నారు. మంగళవారం హిమాయత్నగర్ చౌరస్తాలోని విజయ్ ఠాగూర్ ఫంక్షన్హాల్లో హిమాయత్నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్గా పని చేస్తున్న పర్వతపల్లి కళావతి పదవీ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వాలన చేసి వారు మాట్లాడుతూ ఉద్యోగంలో సక్రమంగా విధులు నిర్వహించి. న్యాయం చేసినప్పుడే వారిని ఎన్నటికి మరచిపోలేరని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందుతున్న కళావతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పొందారని గుర్తు చేశారు. మండలంలో బాకారం, అజీజ్నగర్, హిమాయత్నగర్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆమె ఎన్నో సంవత్సరాలుగా పని చేశారన్నారు. ప్రస్తుతం హిమాయత్నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 14 సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగడం ఆమెను అభినందించారు. వివిధ పాఠశాలల నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, నాయకులు తరలివచ్చి ఆమెను సన్మానించారు. అనంతరం పదవీవిరమణ పొందిన కళావతి జనార్ధన్ మాట్లాడుతూ అందరి అభిమానంతోనే ఇన్ని రోజులు పాఠశాలలో పని చేయడం జరిగిందని అందరితో కష్టసుఖాలు పంచుకుంటూ విద్యార్థుల అభివృద్ధికి తనవంతు కృషి అందించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ విద్యాధికారి వెంకటయ్య, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవియాదవ్, ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పోచయ్య, టీపీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పాండుగౌడ్, లక్ష్మారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓ ప్లాంట్ను ప్రారంభించిన నక్క శ్రీనివాస్ యాదవ్



అబ్దుల్లాపూర్ మెట్టు/ నగర నిజం : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం మజీద్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సురక్షితమైన త్రాగు నీరును అందించే ఆర్వో ప్లాంట్ ను నక్క వెంకటమ్మ యాదవ్ ,నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నక్క శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు నానాటికి కనీస మౌలిక వసతులు లేమితో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మా సంస్థ ద్వారా ఇప్పటికే అనేక మౌలిక వసతులు కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నిష్పత్తిని పెంచడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా సమాన విద్య కోసం పర్యటన చేపడతామని అన్నారు. ఉన్నోళ్ళను లేనోళ్లను కలుపుకొని ఒకే గొడుగు కింద చదివే ప్రభుత్వ విద్యా విధానాన్ని తీసుకురావడంలో ప్రజలందరినీ మమేకం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల విద్యాధికారి అంజయ్య పదవీ విరమణ అభినందన సభ









(నగర నిజం )22 ఏప్రిల్ నగర నిజం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల విద్యాధికారి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యంఈఓ వి.అంజయ్య మంగళవారం పదవీ విరమణ చేయడం జరిగింది,ఈ సందర్భంగాపదవీ విరమణ అభినందన సభ ను ఏర్పాటు చేసి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయ అనుబంధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు,జిల్లా లోని పలు మండలాల విద్యాధికారులు, నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని మండల విద్యాధికారి వి.అంజయ్య-వరలక్ష్మి దంపతులను శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్లప్పుడూ కూడా పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని మా దృష్టికి తీసుకువచ్చి,వాటిని సాధించే వరకు ఉరుకునేవాడు కాదని,ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసమే పరితపించే వాడని తెలిపారు,పలువురు నాయకులు మాట్లాడుతూ వి.అంజయ్య చిన్న పెద్ద అని తేడాలేకుండా అందరిని నవ్వుతూ పలకరిస్తూ కలుపుగోలుగా ఉంటాడని తెలిపారు,పలువురు ఉపాధ్యాయ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ అంజయ్య ఏ పాఠశాలలకు బదిలీపై వెళ్లిన అక్కడి వాతావరణాన్నిఅర్థం చేసుకుని పిల్లల భవిష్యత్తు కొరకేపాటుపడేవాడని గతంలో కూడా వెనుకబడిన ప్రాంతం అయిన కంగ్టి లో చాలా కాలం అక్కడ ఉపాధ్యాయునిగా,ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు బాగా చదువుతున్నారా లేదా ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారా అని స్వయంగా పరిశీలించి నూటికి నూరు శాతం అందరూ విద్యార్థులు ఉతీర్ణతసాధించే విధంగా తన వంతు కృషి చేసేవాడని కొనియాడారు.పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూతన మాట ఒక్కొక్కసారి కొంచెం కటువుగా ఉన్న మనసు మాత్రం వెన్నల ఉంటుందని తెలుపుతూతన జీవితంలో చాలా సమయం విద్యాకై,విద్యార్థుల భవిష్యత్తుకై కేటాయించి,తన కుటుంబానికి తక్కువ సమయం కేటాయించేవాడని,వారి కుటుంబ సభ్యులు కూడా అర్థం చేసుకుని తనకు ఎంతో సపోర్ట్ చేసేవారని ఇప్పటికైనా కుటుంబంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు మండల విద్యాధికారి వి.అంజయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు,ఈ సందర్భంగా విద్యాధికారి వి.అంజయ్య మాట్లాడుతూ తన పదవీ విరమణ అభినందన సభ కు విచ్చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,అలాగే పదవీ విరమణ అభినందన సభ ను విజయవంతం కావడానికి కృషి చేసిన జర్నల్ శేఖర్,మక్షుద్ మియా, మాజీ సర్పంచ్ నవీన్,ఇటికెపల్లి తాజా మాజీ ఎంపీటీసీ పండరి, రాయికోడ్ మండలం ముదిరాజ్ సంగం అధ్యక్షులు రాజుముదిరాజ్,మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాగ్వర్ ప్రవీణ్,ప్రవీణ్ పటేల్,విట్టల్ రెడ్డి, పసియుద్దిన్, జంగీ శ్రీకాంత్,దస్శెట్టి పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, మనీల్ సార్, రాయికోడ్ నడిమి దొడ్డి రాజు, రాయిపల్లి సలావొద్దీన్,లింగపల్లి దత్తు, నాగ్వర్ సయ్యద్, హనుమన్న పటేల్,మొయిజొద్దీన్,నాగ్వర్ పీ, అనిల్, పలువురిని పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా అంజయ్య సార్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు,టి పి టి ఎఫ్ నాయకులు వై.అశోక్ కుమార్, టి పి టి ఎఫ్ పూర్వ అధ్యక్షులు సి.హెచ్ రాములు, ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు పి.భాస్కర్, పి.నాగేశ్వర్ రావు, జీవన్ రావు,రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్.జనార్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, రాయికోడ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్, నాగరాజు, జిల్లా నాయకులు బి.నర్సింలు, ఎల్.పుండరికం, జి.శ్రీనివాస్ రావు, జి.రవీందర్, జి.చంద్రశేఖర్, వీరయ్య, నగేష్, జిగ్రాజ్,పిఆర్టియూ నాయకులు,జిల్లాలోని ఆయా మండలాల విద్యాధికారులు,మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్,మండల నాయకులు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు, పత్రిక రిపోర్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏపీఎం

## రైతులకు ఇబ్బంది కలిగించకుండా చూసుకోవాలని సూచించారు



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 23 పానుగల్ మండల పరిధిలోని బండపల్లి, అన్నారం గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నాడు మండల మహిళా సమైక్య ఏపిఎం వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కేంద్రం వద్ద రైతులు సేద తీరేందుకు నీడ, నీళ్లు, ఏర్పాట్లు చేయాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే వడ్లను కొనుగోలు చెయ్యాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది అని అన్నారు. రైతులు దళారీల చేతిలో మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, లక్ష్మయ్య నాయుడు, విఓఎ రాజు, సీసీ నాగరాజు, మంగపతి, ఎండి వహీద్, డీలర్ నరసింహ, నరసయ్య, యుగంధర్, వెంకటేశులు, కండక్టర్ వెంకటస్వామి, రమేష్ నాయుడు, కుర్వ రాజు, పరశురాముడు, రామకృష్ణ, సుధాకర్, నాగేశ్వరమ్మ, రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు కందకట్ల బాసట

**నేడు శంషాబాద్ రాజ్ మహల్ వేదికగా కందకట్ల సిద్దు రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా**

**ఐటీ పరిశ్రమల నుండి... అమెజాన్ వరకు హాజరు కానున్న 100కు పైగా పరిశ్రమల ప్రతినిధులు**

**నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిద్దు రెడ్డి పిలుపు**




రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(నగరనిజం ప్రతినిధి):సొంత లాభం కొంత మానుకో అన్న చందంగా సామాజిక సేవే ఊపిరిగా చేసుకొని ముందుకు సాగుతున్న శంషాబాద్ యువకుడు, ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి మరో సామాజిక సేవా కార్యక్రమాన్ని భుజానికి ఎత్తుకున్నారు. ఇప్పటివరకు సొంత డబ్బులతో సర్కారు బడులను సింగారిస్తూ వచ్చిన సిద్దు రెడ్డి.... తాజాగా నిరుద్యోగ యువతకు బాసటగా నిలవడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు ఐటీ పరిశ్రమల నుండి మొదలుకొని అమెజాన్ కంపెనీ వరకు 100కు పైగా పరిశ్రమల ప్రతినిధులను ఆహ్వానించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి నడుం బిగించారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ వేదికగా బుధవారం నాడు మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి. శంషాబాద్ కు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిద్దు రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన యువ వ్యాపారవేత్త కందకట్ల సిద్దు రెడ్డి సామాజిక సేవకుడిగా అవతారం ఎత్తారు. ఒక పూట తింటూ.... రెండో పూట పస్తులుంటూ తల్లి కందకట్ల బుచ్చమ్మ రెక్కల కష్టంతో "జీవితం" అనే "సర్కారు" బడిలో ఓనమాలు నేర్చుకున్నారు సిద్దు రెడ్డి.సర్కారు బడిలో చదివి ఉన్నత స్థితికి చేరుకున్న సిద్దు రెడ్డి జీవితంలో తాను పడ్డ కష్టాలను నెమరు వేసుకుంటూ సర్కార్ బడుల వైపు తొంగి చూస్తున్నారు. తాను సంపాదించిన సంపాదనలు ఎంతో కొంత శంషాబాద్ పరిధిలోని సర్కారు బడులను తీర్చిదిద్దడానికి వెచ్చిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు...సర్కారు బడులను సింగారిస్తూ ప్రముఖ సినీ నటుడు సోను సూద్ చేత ప్రశంసలు అందుకున్నారు. అలాంటి కందకట్ల సిద్దు రెడ్డి.... ఇప్పుడు నిరుద్యోగ యువత వైపు దృష్టి సారించారు. ఇప్పటికే ఎడారి దేశం గల్ఫ్ లో సైతం నిరుద్యోగ యువతను ఆదుకోవడానికి మెగా జాబ్ మేళా నిర్వహించిన సిద్దు రెడ్డి....తెలుగు రాష్ట్రాల్లో సైతం జాబ్ వేళా నిర్వహించి నిరుద్యోగులకు అండగా నిలిచారు. తాజాగా తాను పుట్టిన గడ్డ శంషాబాద్ ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యువతను ఆదుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని మెగా జాబ్ మేళా నిర్వహించడానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి వివిధ ఐటీ పరిశ్రమలతో పాటు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అమెజాన్ వంటి అనేక పరిశ్రమలకు చెందిన ప్రతినిధులను ఈ జాబ్ మేళాకు ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ వేదికగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సామాజికవేత్త కంద కట్ల సిద్దు రెడ్డి ప్రకటించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిద్దు రెడ్డి పిలుపునిచ్చారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# జిల్లాలో నీటి కొరత లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు

**అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి, మహాలక్ష్మీ పథకాలు వర్తించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**
**ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి**
**యువ వికాస్ పథకం క్రింద యువతకు ఉపాధి కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**
**ప్రజల సౌకర్యార్థం చౌక ధర దుకాణాలు ఏర్పాటుకు చర్యలు**
**అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం అందించాలి**
**చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి**
**వసతి గృహాలకు స్పీకర్ చేతుల మీదగా వంట సామాగ్రి అందజేత**
**సమీక్ష సమావేశంలో పాల్గొన్న స్పీకర్, ఎమ్మెల్యేలు**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో నీటి కొరత లేకుండా, సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లు పాల్గొని వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజా అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫరా చేపట్టాలన్నారు. నీటి కొరతను అధిగ మించేందుకు గాను ప్రభుత్వం అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన బోర్ల మరమ్మత్తు పనులను చేపట్టాలని ఆయన తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా అందించే ఓహెచ్ఆర్ నీటి ట్యాంకులను శుభ్రం చేస్తూ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు కష్టపడి ప్రత్యేక కార్యచరణతో పనిచేసి ప్రజలకు సేవలందించాలని ఆయన తెలిపారు.ట్రాన్స్ ఫార్మర్ ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న రైతులను ఇబ్బందికి గురిచేయకుండా త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు.అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేపట్టాలని స్పీకర్ అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ యువ వికాస్ పథకం కింద యువతకు ఉపాధి కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పీకర్ సూచించారు.సన్న బియ్యం ను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని స్పీకర్ తెలిపారు. సన్న బియ్యం కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం నూతన చౌకధర దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అకాల వర్షాల వల్ల పంట నష్ట జరిగిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని స్పీకర్ తెలిపారు. పంటలు వేసే సమయం ఆసన్నమైనందున రైతులకు ఎరువులు, విత్తనాలు గోదాముల్లో అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇప్పటికే మంజూరైన రహదారుల నిర్మాణాల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పీకర్ సూచించారు. సమీక్ష సమావేశంలో సంక్షేమ వసతి గృహాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, పెయింటింగ్ వేసిన దృశ్యాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా డిఎస్సిడబ్ల్యూఓ మల్లేశం వివరించారు. తదనంతరం సంక్షేమ వసతి గృహాలకు స్పీకర్ చేతుల మీదుగా వంట సామాగ్రిని అందజేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల దగ్గర సన్న రకం-దొడ్డు రకం వడ్లను వేరువేరుగా ఏర్పాటు చేయాలి

**తప్పులు చేస్తే చర్యలు తప్పవు**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచించారు**



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 23 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)వనపర్తి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల దగ్గర ఉన్నటువంటి వడ్లను సన్న రకం, దొడ్డు రకం వడ్లు కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం నాడు ఐ.డి. ఓ. సి సమావేశ మందిరంలో ఐ.కే.పి., పి. ఏ.సి.ఎస్. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఏ.పి.యం, సి. సి లతో కొనుగోలు కేంద్రాల పనితీరు పై సమీక్ష నిర్వహించారు.చాలా కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం ఒకే చోట పెట్టారని వెంటనే వేరు వేరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పొరపాటున సన్న రకం స్థానంలో దొడ్డ రకం వడ్లు మిల్లుకు వెళ్ళాయి అని తెలిస్తే సంబంధిత సెంటర్ ను వెంటనే ముడివేయడంతో పాటు చర్యలు తీసుకొని భవిష్యత్తులో కూడా సెంటర్ పెట్టకుండా బ్యాన్ చేస్తామని హెచ్చరించారు. కొంతమంది సెంటర్ ఇంచార్జీలకు తేమ ఏవిధంగా చూడాలి, క్యాలీపర్ మిషన్ ద్వారా పరీక్ష ఏవిధంగా చూడాలో తెలియదని అలాంటి వారికి వెంటనే శిక్షణ ఇవ్వాలని లేకుంటే వేరే వాళ్లను నియమించాలని సూచించారు. చాలా కేంద్రాల్లో పెడస్టల్ ఫ్యాన్ వాడకుండా నామ మాత్రానికే పెట్టీ సెంటర్ నిర్వహిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు..నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి కొనుగోలు చేసి ఇవ్వాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని అప్పుడే నాణ్యమయిన బియ్యం ఆశించవచ్చున్నారు.నిర్ణీత నమూనాలో రిజిస్టర్లు నిర్వహించాలని, వచ్చిన వడ్ల వివరాలు, తేమ శాతం తేదీల వారిగా నిర్వహించాలని సూచించారు. సరసమైన సగటు నాణ్యత నిబంధనలు పాటించి వరి కొనుగోలు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా కోపరేటివ్ అధికారి బి. రాణి, డి. యం . జగన్మోహన్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు భూభారతి పూర్తిస్థాయిలో ప్రతి రైతుకు భరోసా

**వివిధ మండలాల్లో భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘ రెడ్డి -జిల్లా కలెక్టర్ -ఆర్డీవో**



వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 23(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) గత ప్రభుత్వంలో ధరణిలో వచ్చిన అనేక సమస్యలకు పరిష్కారం చూపిస్తూ రూపొందించిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టుగా భూ భారతి చట్టం- 2025ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చాక మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేయడం జరిగింది వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి భూ భారతి చట్టంలోని ప్రతి అంశాన్ని ప్రజలందరూ అవగాహన చేసుకోవాలి – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళ ఖాతంలో వేయడం జరిగిందని, ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.మంగళవారం నాడు గోపాల్ పేట, రేవల్లి , ఎదుల మండల రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం – 2025 అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా ఏర్పడిన సమస్యలు ఏమిటి, భూ భారతి చట్టం వల్ల కలగనున్న లాభాలు ఏమిటి అనేది తెలుసుకోవడానికి ప్రతి మండలంలో రైతులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్నా, ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తహసీల్దార్ కు గానీ, ఆర్డీఓ లేదా కలెక్టర్ కు సైతం అధికారం లేకుండా ఉండేదని గుర్తు చేశారు. అన్నదమ్ముల మధ్య గొడవలు ఏర్పడ్డాయని, సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తూ భూ భారతి చట్టం తీసుకురావడం జరిగింది. సమస్యలు ఉంటే ఆర్డీఓ, కలెక్టర్ కు అప్పీల్ చేసుకునే రెండెంచెల అప్పీల్ వ్యవస్థ భూ భారతి చట్టంలో కల్పించడం చాలా కీలకమన్నారు. భూ సమస్యల పరిష్కారానికి గతంలో వెయ్యి రూపాయలు చలానా కట్టి సివిల్ కోర్టులో కేసు పెట్టాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కట్టకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిక్ గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు.భూ సమస్యలు, సర్వే చేయడానికి త్వరలో 1000 మంది సర్వేయర్ల నియామకం చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా మరో 600 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ అధికారుల పై నిందలు మోపి వి.ఆర్. ఒ వ్యవస్థను రద్దు చేసిందని, భూ భారతి చట్టం ప్రకారం తిరిగి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. గ్రామాల్లో సలహా కమిటీ ఏర్పాటు చేసి రైతుల భూ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో తిరిగి అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అసైన్డ్ సమస్యల పరిష్కారానికి శాసన సభ్యులు చైర్మన్ గా వ్యవహరిస్తారని తద్వారా సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 26 లక్షల మంది రైతులకు రూ. 2.00 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పేదలు అందరికీ సన్న బియ్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో 3.10 కోట్ల మందికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి వనపర్తి జిల్లాలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విశ్రాంత ఐ.ఏ.ఎస్. మురళి సలహాలు సూచనల మేరకు ప్రతి మండల కేంద్రంలో రూ . 5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాల నిర్మించి బస్సులు ఇచ్చి చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులను తరలించి విద్యాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు.యాసంగిలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, తాలు, మట్టి ఎక్కువగా లేకుండా ఉండేందుకు కోత యంత్రాలకు ఆర్.పి.యం 19–20 పెట్టీ కోతలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామానికి, మండలానికి మంచి రోడ్లు వేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారు గరిష్టంగా 600చదరపు అడుగులో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని అప్పుడే బిల్లు పడుతుందన్నారు. లేనిపక్షంలో పేద ప్రజలు అనవసరంగా అప్పుల బారిన పడిపోతారని సూచించారు.అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకువచ్చినపుడు అందులోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉంటుందన్నారు. సమస్యలు వచ్చి న్యాయ వ్యవస్థకు వెళ్ళాక చట్టంలో ఉన్న అంశం నాకు తెలియదు అనిచెప్పడానికి వీలు లేదన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణి చట్టంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మేధావులతో చర్చించి భూ భారతి చట్టం -2025 తీసుకురావడం జరిగిందన్నారు. ఏ చట్టం రూపొందించినా వాటి నిబంధనలు తీసుకురావడానికి కొన్ని సంవత్సరాల సమయం పట్టేదని కానీ భూ భారతి చట్టం ఏర్పాటు చేశాక నిబంధనలు కేవలం రెండు నెలల్లో రూపొందించడం గొప్ప విషయం అన్నారు. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలని కోరారు. భూ భారతి చట్టం ప్రకారం ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసే ముందు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టా పాస్ పుస్తకంలో భూమి వివరాలతో పాటు పటం ముద్రించడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇబ్బందుకు తలెత్తే అవకాశం ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ లో లేదా మ్యుటేషన్, సక్సెషన్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీఓ స్థాయిలో కూడా తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. పాస్ పుస్తకం తో పాటు ప్రతి భూమికి ఒక భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పీల్ చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీస్ ఇవ్వడం అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేయడం జరుగుతుందన్నారు. ఎవరిదైనా భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిఫై తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి తండ్రి చనిపోతే ఇద్దరు స్లాట్ బుక్ చేసుకొని ఇద్దరమే హక్కుదారులమి అన్యాయంగా మ్యుటేషన్ చేయించుకుంటే ఇంతకు ముందు చట్టంలో తప్పు సరిదిద్దుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. భూ భారతి చట్టంలో నోటీస్ ఇచ్చి సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డీఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించిందన్నారు. అందుకే భూ భారతి చట్టం పై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం సైతం ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, గోపాల్ పేట తహసిల్దార్ తిలక్ రెడ్డి, రేవల్లి తహసిల్దార్ లక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు సత్యశీలా రెడ్డి, మండల అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి లంకాదహనంలో పాల్గొన్న ఆర్బిఓఎల్ సిఈఓ శ్రీనివాస్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 22:శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా రెండు ప్రధాన ఘట్టాలైన రథోత్సవం, లంకాదహానం వైభవంగా ముగిశాయి. సోమవారం తెల్లవారు జామున నిర్వహించిన లంకాదహనం వేడుకలు ఘనంగా జరిపారు. దేవాలయ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, ఈఓ శేఖర్ గౌడ్ ల ఆధ్వర్యంలో స్వామి పల్లకి సేవను ఊరేగింపుగా నిర్వహించారు. భక్తులు దివిటిలతో, భజన కీర్తనలతో భద్రేశ్వర చౌక్ నుంచి గాంధీచౌక్, జుమ్మా మసీద్, ముర్షద్ దర్గా మీదుగా బసవణ్ణ కట్ట తదితర ప్రాంతాలలో కొనసాగింది. ఉత్సవ ఊరేగింపులో తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. పల్లకి సేవలో భద్రేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఊరేగింపు ముందు కళాకారుల నృత్యప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం బసవణ్ణ కట్ట వద్దకు రాగానే ఏర్పాటు చేసిన శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా లంకాదహన వేడుకలను ప్రారంభించారు. భక్తులు భారీ ఎత్తున బాణాసంచాలను పేలుస్తూ అంబరాన్నంటేలా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, వీరశైవ సమాజం సభ్యులు, యువదళ్ సభ్యులు, నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మజీద్ పూర్ పాఠశాలలో ఘనంగా మన ఊరి బడి పండుగ

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మల్ రెడ్డి రంగారెడ్డి**

**విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు గ్రామస్థుల అంకితభావం: వందేమాతరం రవీంద్ర**

**మినరల్ వాటర్ ప్లాంట్ సహకారం అందించిన నక్క శ్రీనివాస్ యాదవ్**













అబ్దుల్లాపూర్ మెట్టు / నగర నిజం : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని మజీద్ పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల మన ఊరి బడి పండుగ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు వి.విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అందంగా తీర్చిదిద్ది ఇది ప్రభుత్వ పాఠశాల అంటే ఎవరు కూడా నమ్మలేని విధంగా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వాడినినే, మీ పాఠశాలను ఇతర ప్రభుత్వ పాఠశాలకు ఆదర్శంగా నిలబెట్టి విద్యార్థులు చదువులో రాణించి ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న నర్సరీని నెల రోజుల్లో అక్కడ నుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు వందేమాతరం రవీందర్ మాట్లాడుతూ... గ్రామంలోని పేద విద్యార్థులు మంచి చదువులు చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబోధన చేసిన గురువులకు పేరు ప్రాఖ్యాతులు తీసుకురావాలని లక్ష్యంతో గ్రామంలో కూలీ పనులు చేసుకునే పేదవాళ్లు సైతం ఇంటికి వంద రూపాయల చొప్పున సహకారం అందించడం వారి సంకల్పానికి నిదర్శనం అన్నారు. తాను దూర ప్రాంతం నుండి ఇక్కడకు రావడానికి మీ కృషి పట్టుదలే కారణం అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ....గుంతపల్లి ,నర్రపల్లి గండి చెరువు, మజీద్ పూర్ ,గ్రామాలకు చెందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు తమ పాఠశాలకు పంపిస్తే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలను చూపించి మా చిత్తశుద్ధిని నిరూపించుకుంటామన్నారు. ఈ సందర్భంగా నక్క శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఘనంగా ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వ స్కాలర్షిప్ కు ఎంపికైన 15 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభా ప్రాంగణం జన సంద్రాన్ని తలపించింది.ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, అబ్దుల్లాపూర్ మెట్టు మండల విద్యాశాఖ అధికారి జగదీశ్వర్, మాజీ సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, మాజీ వార్డు సభ్యులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తాళ నాగమణి వెంకటేశు, ఎండి జిలాని,సహకార బ్యాంక్ సభ్యులు రాజశేఖర్ , గ్రామపంచాయతీ సెక్రటరీ రాఘవేందర్, స్పెషల్ ఆఫీసర్ , గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో..ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజయంకిత గౌడ్



**నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 22:నిరుపేద బిసి కుటుంబానికి చెందిన గవర్నమెంట్ మహాత్మా జ్యోతిబాపులే బషీరాబాద్ కళాశాలలో చదువుకుంటూ ఇంటర్మీడియట్ లో ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 988 మార్కులు సంపాదించిన విజయంకిత గౌడ్ కు రాఘవేందర్ గౌడ్ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యానికి , సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.**

# అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలి

**భూ భారతి చట్టం పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి**

**వేసవిలో త్రాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి**

**పెండింగ్ లో ఉన్న పర్యాటక అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**

**సి.ఎం.అర్ బకాయిలు మిల్లర్ల నుండి రికవరీ చేయాలి**

**సమీక్ష సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. అధికారులను ఆదేశించారు**





మహబూబ్ నగర్ / నగర నిజం ఏప్రిల్ 23 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) : మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని మంగళవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష నిర్వహించారు.త్రాగునీటి సరఫరా,ధాన్యం కొనుగోలు, పర్యాటక అభివృద్ధి పనులు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో హాబిటేషన్ లు, పట్టణ ప్రాంతాలలో త్రాగు నీరు సరఫరాపై మిషన్ భగీరథ అధికారులు వివరించారు.మంత్రి మాట్లాడుతూ రిజర్వాయర్లలో నీటి నిల్వలకు ఇబ్బంది లేదని, నిర్వహణలో కొన్ని లోపాలు ఉన్నాయని,వాటిని పరిష్కరించి వేసవిలో త్రాగు నీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.అత్యవసర పరిస్థితిలో త్రాగునీరు సరఫరా చచేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. జిల్లా కలెక్టర్లకు కోటి రూపాయలు నిధులను కేటాయించారని ఈ సందర్భంగా తెలిపారు. ఇంకా అదనంగా శాసనసభ్యుల ఎస్.డి. ఎఫ్ నిధులు కూడా వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.ధాన్యం కొనుగోలుపై సమీక్షించారు.రైతులు వరి ధన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే నిర్ణీత తేమశాతం, నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం తూకం వేసిన వెంటనే కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం ననుసరించి రశీదు వెంటనే అంద చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ వంద శాతం అమలు చేయాలని అన్నారు. రైతులు ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసుకుని పడిగాపులు పడకుండా కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మిల్లులకు పంపించాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితిల్లో తేమ, తాలు పేరిట తరుగు తీయవద్దని స్పష్టం చేశారు.గత రబీలో మిల్లర్ లు వడ్లు మిల్లింగ్ చేసి బియ్యం డెలివరీ చేయకుండా అమ్ముకున్న వారి నుంచి 150 కోట్ల మేర బకాయిలు రికవరీ చేయాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి కొనుగోళ్లు పర్యవేక్షణ చేయాలని సూచించారుమార్కెట్ యార్డు ల వద్ద నిధులతో అదనంగా టార్పాలిన్ లు కొనుగోలు చేయాలని,వర్షం పడితే ఒక్క ధాన్యం గింజ తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మార్కెట్ యార్డులలో రైతులకు త్రాగునీరు టాయిలెట్లు షెడ్డు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిర్వాహకులు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్ళు సాఫీగా నిర్వహించేలా సమీక్షించి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు సూచించారు ప్రభుత్వం రూ.500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ అంద చేస్తుందని, పేరు, ఆధార్ నెంబర్, రేషన్ కార్డులో తప్పుల వలన అర్హులు మిస్ అయ్యారని ,బి ఆలాంటి వారు మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వాలని చెప్పారు.200 యూనిట్ లోపల విద్యుత్ వినియోగించుకునే వారికి జీరో బిల్లు రాకుంటే వాటిని కూడా సరి చేయాలనిబి సూచించారు.15 రోజుల్లో ప్రోఫోర్మా రూపొందించి అర్హులైన వారు ఉంటే జాబితా రూపొందించి డేటా తయారు చేయాలనిబి సూచించారు.నూతన రేషన్ కార్డు లు కూడా అంద చేయనున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో పర్యాటక అభివృద్ధి పనులు సమీక్షించారు.ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వెంటనే చేపట్టాలని అన్నారు పిల్లల మర్రి లో,కోయిల్ సాగర్ లో ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వెంటనే టెండర్ పిలిచి చేపట్టాలని ఆదేశించారు..శిల్పారామంలో ఉన్న ఆడిటోరియం లో సౌండ్ ప్రూఫ్ కు ఎస్టిమేట్ వేయాలని పర్యాటక అభివృద్ధి శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.మన్యంకొండ లో హరిత హోటల్, కళ్యాణ మండపం పనులు పూర్తి చేయాలన్నారు..ట్యాంకుబండ్ నెక్లెస్ రోడ్డు, ఐ లాండ్ పనులు రీ ఎస్టిమేట్ చేయాలని చెప్పారు మహబూబ్ నగర్ లో నిర్మాణం లో ఉన్న టూరిజం హోటల్ నిర్మాణ పనులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ విజయేందిరా బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్. కే.రుద్ర చిట్ ఫండ్. ప్రైవేట్ లిమిటెడ్ 4 వ వార్షికోత్సవ వేడుకలు





ఎల్బీనగర్/ నగర నిజం :హైదరాబాద్ అల్కాపురిలోని శ్రీకృష్ణ టెంపుల్ పక్కన ఉన్న గురుకృప బిల్డింగ్ రెండో అంతస్తులో కొనసాగుతున్న ఆర్.కే. రుద్ర చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కల్లూరి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “2021 మార్చి 16న కేవలం 122 చందాదారులతో మా సంస్థ ప్రారంభమైంది. ఆ తరువాత క్రమంగా చందాదారుల విశ్వాసాన్ని అందుకుంటూ దినదిన ప్రగతి సాధిస్తూ, 806 మంది చందాదారులతో సంస్థను విజయవంతంగా నడిపిస్తున్నాం. ఇది మా ప్రయత్నం కాదు, మా చందాదారుల నమ్మకానికి, మమ్మల్ని ఆదరించిన వారందరికీ గుర్తుగా నిలుస్తుంది” అని అన్నారు. ప్రతి ఒక్క చందాదారుడు తమ కుటుంబ సభ్యుడిలా భావిస్తూ సేవలందించడమే తమ లక్ష్యమని, నమ్మకానికి మరో పేరు ఆర్.కే. రుద్ర చిట్ ఫండ్స్గా పేరు సంపాదించుకున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకలో చిట్ ఫండ్ ఏజెంట్లు, కస్టమర్లు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ అభివృద్ధి కథనాన్ని ప్రస్తావిస్తూ వీడియో ప్రదర్శించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఆ తర్వాత కళాకారులద్వారా సంగీత నృత్యాలతో కూడిన ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఇలా వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకంగా ఉంటుందని చందాదారులు భావం వ్యక్తం చేశారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# దళిత రత్న అవార్డు గ్రహీతలను సన్మానించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతమ్




నగర నిజం, హైదరాబాద్, ఏప్రిల్ 22:దళిత రత్న అవార్డులు అందుకున్న దొమ్మాటి శివకుమార్, మీసాల ఎల్లేష్ లను, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతమ్ మంగళవారం మాసబ్ ట్యాంకులోని వారి చాంబర్ లో అభినందించారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆయన ఆకాంక్షించారు. దళిత రత్న అవార్డు గ్రహీతలు తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, తెలంగాణ దండోరా విద్యార్థి సంఘం స్టేట్ కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్ లు మాట్లాడుతూ, మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ వారి చాంబర్ లో మమ్మల్ని అభినందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు దొమ్మాటి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో హనుమాన్ దీక్ష విరమించిన బీజేపీ నేత బుక్క వేణుగోపాల్

**శంషాబాద్ అమ్మపల్లి అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ దీక్ష తీసుకున్న బుక్క వేణుగోపాల్**

**కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బుక్క**




రాజేంద్రనగర్, ఏప్రిల్ 22(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ హనుమాన్ మంగళవారం నాడు కొండగట్టు ఆలయంలో దీక్ష విరమించారు. ఈ మేరకు కొండగట్టు హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో బుక్క వేణుగోపాల్ హనుమాన్ దీక్ష విరమించారు. శంషాబాద్ మండలంలోని నర్ఖూడ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ఇటీవల నర్ఖూడ లోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ దీక్ష చేపట్టారు. దీక్షాకాలం పూర్తి కావడంతో మంగళవారం నాడు కొండగట్టు హనుమాన్ దేవాలయానికి వెళ్లిన బుక్క వేణుగోపాల్... ఆలయ వేద పండితుల ఆధ్వర్యంలో దీక్ష విరమించారు. ఈ మేరకు కొండగట్టు ఆలయంలో స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మజీద్ పూర్‌లో మన ఊరి బడి పండుగలో - సేవా భావం కలిగిన పాండాల కృష్ణను- సన్మానించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




అబ్దుల్లాపూర్ మెట్టు/ నగర నిజం : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం మజీద్ పూర్ గ్రామంలో "మన ఊరి బడి" పేరిట సోమవారం నిర్వహించిన విద్యా పండుగ ఎంతో ఉత్సాహంగా సాగింది. గ్రామస్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి వేదికగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలవగా, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన టెంట్ హౌస్ నిర్వాహకుడు పాండాల కృష్ణ అందరి దృష్టిని ఆకర్షించారు.సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన పాండాల కృష్ణ తన స్వగ్రామంలో విద్యాభివృద్ధికి తన వంతు తోడ్పాటునివ్వాలని సంకల్పించి, బడి పండుగ కోసం అవసరమైన టెంట్ సామాగ్రి %-% కుర్చీలు, విఐపి మ్యాట్లు, షెడ్లు, మైకులు, బానర్లు తదితరాన్ని పూర్తిగా ఉచితంగా అందించాడు. అంతేగాక, ఈ సామాగ్రిని సభా ప్రాంగణానికి చేరవేయడానికైనా ఒక్క రూపాయి ట్రాన్స్ పోర్టు ఖర్చు కూడా తీసుకోలేదు.తన గ్రామంలోని పేద విద్యార్థులు చదువులో ముందుకు సాగి, ఉన్నతస్థాయిలో ఎదగాలని ఆయన ఆశగా భావించడమే కాక, ఆ ఆశను నెరవేర్చేందుకు సాధ్యమైనంత సాయం చేస్తానన్న సంకల్పం ఆయన సేవా మనోభావానికి నిదర్శనం.ఈ ఉదారతను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి, ఈ విషయం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పాండాల కృష్ణను బహిరంగంగా శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి అభినందించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కీలకమని, పాండాల కృష్ణలాంటి యువకులు ఇతరులకు ప్రేరణగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాండాల కృష్ణ సేవా మనోభావాన్ని ప్రశంసిస్తూ, ఆయన మాదిరిగా మరిన్ని యువకులు ముందుకు రావాలని ఆకాంక్షించారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి సన్మానించిన

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




మహబూబ్ నగర్ జిల్లా: నగర నిజం ఏప్రిల్ 23 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు ) పాలమూరు జిల్లా కేంద్రంలోని మంగళవారం నాడు ఇంటర్ ఫలితాలు కావున అత్యత్య మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఇంటర్ రెండవ సంవత్సరం లో బైపిసి (తెలుగు మీడియం) మహాలక్ష్మి 1000 మార్కులకు గాను 981 మార్కులు ,ఇంటర్( ఉర్దూ మీడియం) మొదటి సంవత్సరం చదువుతున్న అఫియా పర్విన్ 440 మార్కులకు 436 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఆయన ఘనంగా సన్మానించి అభినందించారు. ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతూ ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు సంతోషం గా ఉందన్నారు. రానున్న నీట్ మరియు ఎప్సెట్ లో కూడా ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తప్పకుండా మంచి ర్యాంకులు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, లెక్చరర్స్ సునీత, కవిత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీమంత్రి దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి వేడుకలు

**ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి**





మొయినాబాద్ మున్సిపాలిటీ ఏప్రిల్ 22 (నగర నిజం )ఇంద్రారెడ్డి కుటుంబానికి రాజకీయ జీవితాన్ని ఇచ్చింది చేవెళ్ల ప్రజలేనని.. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు ఇంద్రారెడ్డి కుటుంబం రుణపడి ఉందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. మాజీ హోంమంత్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంతోపాటు చిలుకూరు, మండల పరిధిలోని రెడ్డిపల్లిలో ఇంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... ఇంద్రారెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించి 25ఏళ్లు అయినా ప్రజల్లో చెరగని ముద్ర వేశారన్నారు. ఆయనపై ప్రజలు చూపించిన ఆదరాభిమానాలే తమకు కొండంత బలాన్నిస్తున్నాయన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రాంత ప్రజల ఆదరణను ఎప్పటికీ మరువలేమన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడుతూనే ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఇంద్రారెడ్డి ఆశయ సాధనకోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రాజకీయంగా నిలబెట్టిన చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇంద్రారెడ్డి కుటుంబం ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో ఆమె తనయుడు కౌశిక్ రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రెడ్డి, ఉపాధ్యక్షుడు జయవంత్, సర్పంచ్ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు కోట్ల నరోత్తంరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు డప్పు రాజు, రవుఫ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్మోహన్రెడ్డి, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్, కృష్ణారెడ్డి, శ్రీహరియాదవ్, మాజీ ఎంపీటీసీలు మాణిక్రెడ్డి, శ్రీనివాస్, రవీందర్, నాయకులు అంజిరెడ్డి, గణేష్ రెడ్డి, సురేందర్ గౌడ్, తిరుపతిరెడ్డి, నర్సింహగౌడ్, సంజీవరావు, అంజయ్యగౌడ్, రామ్ చందర్ ముదిరాజ్ ,అరవింద్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో గిరిజన అమ్మాయి సత్తా




హయత్ నగర్/ నగర నిజం : ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఫలితాలలో అబ్దుల్లాపూర్ మెట్ మండలానికి చెందిన గిరిజన అమ్మాయి ప్రతిభ చాటింది. రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్-2, చెందిన సిపిఐ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరి సింగ్ నాయక్ కవిత దంపతుల కూతురు అజ్మీరా శృతి భాయ్ బైపీసీ లో 1000/957 మార్కులు సాధించింది. అజ్మీరా శృతి భాయ్ తల్లిదండ్రులు మరియు పలువురు అభినందించారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతలను సన్మానించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతమ్




నగర నిజం, హైదరాబాద్, ఏప్రిల్ 22:దళిత రత్న అవార్డులు అందుకున్న దొమ్మాటి శివకుమార్, మీసాల ఎల్లేష్ లను, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతమ్ మంగళవారం మాసబ్ ట్యాంకులోని వారి చాంబర్ లో అభినందించారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆయన ఆకాంక్షించారు. దళిత రత్న అవార్డు గ్రహీతలు తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, తెలంగాణ దండోరా విద్యార్థి సంఘం స్టేట్ కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్ లు మాట్లాడుతూ, మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ వారి చాంబర్ లో మమ్మల్ని అభినందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు దొమ్మాటి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల కోసం కలెక్టర్‌కు వినతిపత్రం



సికింద్రాబాద్/ నగర నిజం: దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వినతిపత్రం సమర్పించారు. దళితుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి పలు డిమాండ్లతో ఈ వినతిపత్రాన్ని అందజేశారు.వారిడి ప్రధాన డిమాండ్లు ఇలా ఉన్నాయి: రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల కోసం దరఖాస్తు చేసిన వారి డేటా వల్ల కొత్త దరఖాస్తులకు అవకాశం లేకుండా పోతున్న నేపథ్యంలో, వెంటనే సవరణ చేసి సంబంధిత తేదీలను తొలగించాలి. ఎస్సీ ఇండ్ల స్కీం కింద 2018 నుంచి 2022 వరకూ పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను విడుదల చేయాలి. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. దళితులపై దాడులకు పాల్పడిన వారిని ఎలాంటి జాప్యం లేకుండా కఠినంగా శిక్షించాలి. మిగులు భూముల్లో దళితుల కోసం మంచి ఇండ్ల స్థలాలు ఏర్పాటుచేయాలి. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు న్యాయంగా పంపిణీ చేయాలి. ఈ కార్యక్రమంలో మెడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే సాదేవ్, సహాయ కార్యదర్శి చిలుముల మల్లేశం, సీనియర్ నాయకులు బి నరేందర్, కే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త రుచులతో విశేష ప్రజాదరణ పొందుతున్న మనసురాబాద్‌లోని సంఘం హెూటల్





మనసురాబాద్/నగర నిజం :మనసురాబాద్ పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ పక్కన లైన్ లో ప్రొప్రైటర్ ఊట్కూరి చంద్రశేఖర్ రెడ్డి నేత్రుత్వంలో ఏర్పాటు చేసిన సంఘం హెూటల్ రుచికరమైన వంటకాలతో అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద సుచి శుభ్రతతో సరికొత్త రుచులతో టిఫిన్స్ దోస, ఇడ్లీ, పూరీ, చపాతి, పరోటా, స్పెషల్ గా చికెన్ విత్ పూరి, పెసరట్టు, రాగి దోస, మసాలా దోస, బట్టర్ పనీర్ దోస, చాయ్, జ్యూస్, వడ,బజ్జి పునుగులు, కారమప్పలు తెలంగాణ అతంటిక్ తో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. అదేవిధంగా క్యాటరింగ్ ఆర్డర్స్ 50 నుండి 1000 మంది దాకా తీసుకుంటామని అన్నారు. త్వరలో స్విగ్గి, జొమాటో ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. పరిసర ప్రాంత ప్రజలు సంఘం హెూటల్ కు విచ్చేసి తమ రుచులను ఆస్వాదించాలని కోరుతూ మరిన్ని వివరాల కొరకు 9603116622 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# నాగోల్ ఆనంద్ నగర్ లోని ఫస్ట్ క్రై ఇంటెల్లి టాట్స్ ప్రీ స్కూల్ అండ్ డే కేర్ లో అడ్మిషన్లు ప్రారంభం







నాగోల్ /నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడ ఆనంద్ నగర్ లోని విజయ డయాగ్నస్టిక్ సెంటర్ పక్క లైన్ లో లలిత నగర్ రోడ్ లో నిర్వాహకులు వైష్ణవి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఫస్ట్ క్రై ఇంటెల్లి టాట్స్ ప్రీ స్కూల్ అండ్ డే కేర్ లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు వైష్ణవి మాట్లాడుతూ మావద్ద అపార అనుభవం గల సిబ్బందితో సరికొత్త ఆకర్షించే అంబియన్స్ తో అధునాతనమైన ఆట వస్తువులచే విద్యను అందుబాటు ఫీజుతో బోధిస్తున్నట్లు తెలిపారు. ఐతే రెండేళ్ల వయసు నుండి ఆరేళ్ల వయసు వరకు ఉన్న పిల్లలకు విద్యను బోధిస్తామని అన్నారు. నర్సరీ, డే కేర్, పీపీ 1, పిపి2 కు మానిటసరీ, సీబీఎస్సీ సిలబస్ కలిపి చెప్తామని అన్నారు. మా సిబ్బంది మీ పిల్లలను ఒక కుటుంబ సభ్యుల లాగా చూసుకుంటుంది అన్నారు. ఎలాంటి అభద్రత సౌకర్యం లేకుండా సీసీ కెమెరా పర్యవేక్షణలో మీ పిల్లలకు విద్యను అందిస్తామని అన్నారు. ఏసీ గదుల్లో మీ పిల్లలకు విద్యను బోధిస్తామని తెలిపారు. మీ పిల్లల ఉన్నత భవిష్యత్తుకు ఈ మా స్కూల్ మంచి ప్లాట్ ఫమ్ అని అన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఆసక్తి కలవారు గూగుల్లో ఫస్ట్ క్రై ఇంటెల్లి టాట్స్ ప్రీ స్కూల్ అండ్ డే కేర్ అని టైప్ చేస్తే తెలుస్తాయని, ఫోన్ ద్వారా అయితే 8309844853 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించాలి : డా. వై. రాజ్ కుమార్



**నాగోల్ /నగర నిజం : పహేల్గామ్,అనంతనాగ్ లో పర్యాటకులపై విచ్చలవిడిగా కాల్పులు జరిపి 25 మందిని పొట్టన పెట్టుకోవడం బాధాకరమని బిజెపి నగర కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ అన్నారు. పర్యాటకులు హిందువులని తెలిశాకే పదినిమిషాలు విరామం లేకుండా కాల్పులు జరపడం చూస్తుంటే హిందువులపై ఎంత విషం చిమ్ముతున్నారో అర్థమవుతుంది అన్నారు. పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి తగ్గిన గుణపాఠం చెప్పాలని భారత ప్రధాని మోడీని కోరారు.**

# ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ఎమ్మార్వో కు వినతి పత్రం

అబ్దుల్లాపూర్మెట్ / నగర నిజం: కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని తట్టిఅన్నారం మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్ సోమవారం నాడు అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దారు కి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ని సర్వే నంబర్ 73 ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని తెలిపారు. వెంటనే ఆ భూమిని సర్వేచేసి హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు పట్టించుకోకపోతే కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉన్నదని తెలిపారు. స్థానిక గ్రామ ప్రజలు ,తదితరులు ,పాల్గొన్నారు.

# ఫలితాలు ఏవైనా శ్రీ గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులే ముందంజ

**రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన శ్రీ గాయత్రి విద్యార్థులకు అభినందించి శుభాకాంక్షలు తెలిపిన శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్**



H.Renuka Sri(Bipc-II) 987/1000



Misba (Bipc-II) 972/1000



Arshiya(Bipc-II) 967/1000

హైదరాబాద్ నగర నిజం ఏప్రిల్ 32 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు ) మంగళవారం నాడు ఇంటర్ ఫలితాలు ప్రకటించిన ఫలితాల్లో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాప్ మార్కులతో మరోసారి ప్రతిభ చాటారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో అద్భుతంగా రాణించారు ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు స్టేట్ టాప్ మార్కులు సాధించారని శ్రీ గాయత్రి విద్యా సంస్థల అధినేత ( చైర్మన్) సురగౌని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు సీనియర్ బైపీసీలో రాష్ట్రస్థాయిలో (రేణుక శ్రీ–987/1000) (మిస్బా –972/1000) (అర్షియా–967/1000)( నిషాద్ అఫ్రోజ్–919/1000)(లక్ష్మీకాంత్ 880/–1000) మార్కులు సాధించారని పేర్కొన్నారు జూనియర్ బైపీసీలో (నిషా– 418/440) మార్కులు సాధించారని తెలిపారు రాష్ట్రస్థాయి మార్కులతో ప్రతిభ చాటినందుకు ఆయన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# తట్టి అన్నారం చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని సూసైడ్

నాగోల్/ నగర నిజం: తట్టి అన్నారం వాసి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బయో సైన్స్ విద్యార్థినిగా చదువుతోన్న సుక్క అరుంధతి (17) ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బోటనీ ఫెయిల్ అయిందని మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల తెలిపిన ప్రకారం.. తట్టి అన్నారం వైఎస్ఆర్ కాలనీకి చెందిన సుక్కా గౌతమ్ అనే యువకుడు మంగళవారం నాడు నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన చెల్లెమ్మ అరుంధతి ఇంటర్ ఫలితాల్లో బోటనీ లో ఫెయిల్ అయిందని , దాంతో తీవ్ర మానసిక వేదనకు లోనై, మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్నపుడు చీరతో పైన ఇనుపరాడుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపాడు. కుటుంబసభ్యులు ఆమెను వెంటనే సుప్రజా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.పరీక్షల్లో విఫలమైనందున మనోవేదనతోనే అరుంధతి ఈ చర్యకు పాల్పడినట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. మృతికి ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని కూడా తెలిపారు. ఫిర్యాదుతో పాటు ఇతర ఆధారాలపై క్రిమినల్ నెంబర్ 318/2025 కింద కేసు నమోదు చేసి, 194 బిఎన్ఎస్ఎస్ కింద నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తును ఎస్ఐ వి.రమేష్‌కు అప్పగించినట్లు ఇన్స్పెక్టర్ ఎ.సూర్యనాయక్ తెలిపారు.

# వేసవి... పిల్లలు జాగ్రత్త

**పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి**

**స్విమ్మింగ్ పూల్, చెరువులు, కుంటలలో ఈతకు పంపవద్దు**

**వికారాబాద్ టౌన్ సిఐ భీమ్ కుమార్**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 నగర నిజం : నేటి నుండి వేసవి సెలవులు తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు దినాలు ప్రకటిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో అమాయక పిల్లలు తల్లిదండ్రుల జీవనోపాధికి కూలీ పనులకు పోవడం పట్ల చెరువులు కుంటలకు ఈత కొట్టడానికి వెళ్తున్న పిల్లల పట్ల కుటుంబ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలని వికారాబాద్ పట్టణ సిఐ భీమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. విపరీతమైన ఎండ తీవ్రత రూపం దాల్చడంతో సేద తీర్చుకోవడానికి చల్లని నీటిలో ఈత కొట్టడానికి సరదాగా ఎంజాయ్ చేయడానికి ఈత రాకపోయినా పిల్లలు తహతహలాడుతూ చెరువులు కుంటలలోకి వెళ్లి ప్రాణాలు పోతున్న ఘటనలు గతంలో ఎన్నో సంఘటనలు చోటుచేసుకున్నాయని అలాంటి ఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా ఈ వేసవికాలం పూర్తయ్యే వరకు పిల్లలను ఈతకు పంపకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని భీమ్ కుమార్ అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో వంటిపూట బడులు అయిపోయి నేటి నుండి పాఠశాలలకు సమ్మర్ హాలిడేస్ ప్రభుత్వం ప్రకటించడంతో పిల్లలు ఇంటి దగ్గరనే ఉండడం తల్లిదండ్రులకు చెప్పకుండా చెరువులు కుంటలకు ఈత కొట్టడానికి వెళుతున్నట్లు తెలిస్తే గ్రామాలలోని ప్రజలు పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాక ఎండ తీవ్రత వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉక్కపోతకు తట్టుకోలేక ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆరు బయట నిద్రిస్తున్న సమయంలో దొంగల బెడద నుంచి కాపాడుకోవాలని బయట నిద్రిస్తున్న సమయంలో ఎలాంటి విలువైన వస్తువులు ఆభరణాలు ధరించకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. పిల్లలను చెరువులు కుంటలు స్విమ్మింగ్ పూల్ లో కి పంపకుండా చూడడమే కాక వేసవికాలంలో ఎక్కడ తిరగకుండా వడదెబ్బకు గురి కాకుండా తమ తమ ఇండ్లల్లోనే ఉంటూ కాలం గడపవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ ఎండలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని సిఐ బీమ్ కుమార్ సూచించారు. వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా డాక్టర్ల సూచనలు సలహాలు పాటిస్తూ, నిమ్మరసంతో పాటు, అంబలి, మజ్జిగ, ప్రతి గంటకు ఒకసారి త్రాగు నీరు సేవిస్తూ ఉపశనం పొందాలని భీమ్ కుమార్ తెలిపారు.

# ఈనెల 27న మెగా రక్త దాన శిబిరం



బి.ఎన్. రెడ్డి నగర్ / నగర నిజం : మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ పదహారవ వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27, 2025 ఆదివారం నాడు రోడ్ నెంబర్ 3/5, వైదేవి నగర్ పార్క్ లో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యే హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సి.బి. చంద్రకుమార్‌కు ఆహ్వాన పత్రికను సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ అందజేశారు.ఈ సందర్భంగా రాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాటసింగారం గ్రామ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



అబ్దుల్లాపూర్ మెట్ ,ఏప్రిల్ 22(నగర నిజం) : బాటసింగారం గ్రామ పరిధిలోని దేశ్–ముఖి రోడ్ వద్ద గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం మంగళవారం మద్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో లభ్యమైంది. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి కుంచంగి రాంబాబుకు తెలిసిన వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి అతన్ని పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు.మృతుడి వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాలుగా ఉండే అవకాశం ఉంది. అతడు గత కొన్ని రోజులుగా బాటసింగారం గ్రామం, ఇందిరమ్మ కాలనీ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు స్థానికులు తెలిపారు. అనారోగ్య కారణాల వలన మృతి చెందినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జర్నలిస్టు జగన్‌ని పరామర్శించిన సిపిఐ నాయకులు



హయత్ నగర్/ నగర నిజం : అబ్దుల్లాపూర్ మెట్టు ప్రజాపక్షం సీనియర్ జర్నలిస్టు గూడెపు జగన్ గౌడ్ నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హయత్ నగర్ లోని నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, మండల కౌన్సిల్ సభ్యుడు ధూపం నిరంజన్, సర్వసేవ సంగ్ జిల్లా కన్వీనర్ సైదులు ముదిరాజు హాస్పిటల్ కు వెళ్లారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కలకల్ గ్రామపంచాయతీ భూమి అన్యక్రాంతానికి వత్తాసు పలికిన కాలకల్ సెక్రెటరీ.

**పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం.**

**60 లక్షల చెక్కు ఒకటేసారి డ్రా చేయడం ఏమిటి.!**

**అక్రమాలకు పాల్పడుతున్న సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలి.**





మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్ మండల పరిధిలోని కాలాకల్ పంచాయతీకి సంబంధించిన భూమిని అన్యక్రాంతం కాకుండా కాపాడాలని సెక్రటరీకి పలు మార్లు విన్నవించు కాలాకాల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కమ్మరి వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు ఆచాగాని ప్రభాకర్ గౌడ్, వివరాల్లోకి వెళితే ఒక ప్రైవేట్ వెంచర్ కు సంబంధించిన భూమిని గతంలో గ్రామపంచాయతీ కి గిఫ్ట్ డిలీట్ చేశారని పార్టీ నాయకులు భూమిని కొందరు స్వార్థంతో కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని భూమి చుట్టూ కడేలు వేసి కాపాడాలని గ్రామ సెక్రటరీ కి పలుమార్లు ఫిర్యాదు చేశారు. కానీ కాలాకల్ సెక్రటరీ ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా అక్రమార్కులతో చేతులు కలిపి కలాకల్ గ్రామపంచాయతీకి సంబంధించిన భూమిలో ప్రైవేటు వారి బోర్డు వేయడానికి సహకరించింది. కాలకల్ మేజర్ గ్రామపంచాయతీ లోని సర్వే నంబర్లు 276,277,278,281,282,283,284లో దాదాపు 22 ఎకరాల పైచిలుకు భూమిని 4-5-2004లో వెంచర్ కు చెందిన భూమిని డాక్యుమెంట్ నెంబర్ 1792/2005 గిఫ్ట్ డిడ్ చేసినట్టు తెలిపారు అందులో ప్రజల ప్రయోజనార్థం ప్రజలకు గ్రామానికి ఉపయోగించేందుకు గాను రెండు నాలుగు 2005లో డాక్యుమెంట్ నెంబర్ 1792/2005లో గిఫ్ట్ డిడ్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. కొందరు రోడ్లు నక్ష తొలగించి ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నం చేస్తున్నారని వాటిని కాపాడాలని ప్రజలకు న్యాయం చేయాలని కాలకల్ మాజీ సర్పంచ్ కమ్మర్ సత్యనారాయణ మరియు మాజీ వార్డు సభ్యులు అచ్చగోని ప్రభాకర్ సెక్రెటరీ కి ఫిర్యాదు చేశారు. కాలాకల్ సెక్రటరీ పట్టించుకోకపోవడం, ప్రైవేట్ వారికి సహకరించి బోర్డు పాతించడం ఎంతవరకు సమంజసం అన్నారు. నీతికి పాల్పడుతున్న సెక్రటరీని వెంటనే సస్పెండ్ చేసి కాలాకల్ కు న్యాయం చేయాలని గ్రామస్తులు మీడియాతో తెలిపారు. కాలాకల్ గ్రామానికి సంబంధించిన ఒక కాంట్రాక్టర్ కి 60 లక్షల రూపాయలు ఒకేసారి చెక్కులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని, గ్రామసభలో 30 లక్షల వరకు ఇవ్వాలని గ్రామస్తులు అన్నప్పటికీ, 60 లక్షల చెక్కు మంజూరు మంజూరు చేయడం, గ్రామపంచాయతీలో మరికొన్ని నిధులు దుర్వినియోగం జరిగాయని జరిగాయని కాలకల్ మాజీ సర్పంచ్ కమ్మరి వెంకటేశం అర్చకుని ప్రభాకర్ మీడియాతో తెలిపారు.

# రామయపల్లి పెద్ద చెరువులోకి అక్రమంగా మురికి నీరు తరలింపు

**అక్రమ వెంచర్ దారులపై కలెక్టర్కు మంత్రికి సమస్య దృష్టికి తీసుకెళ్తాం**

**గతంలో కూడా పలుమార్లు ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం , వివిధ సంఘాలు, గ్రామస్తులు.**

**రామయపల్లి గ్రామంలో గ్రామ సభ మీరు, పారిశుధ్య., హరితహారం పై గ్రామసభ.**




మెదక్ బ్యూరో/ నగర నిజం: రామయపల్లి గ్రామంలో గ్రామ సభలో భాగంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు అయినటువంటి పారిశుధ్యం, నీటి సరఫరా అంతరాయం కాకుండా చూడాలని, హరితహారం మొక్కలను రోజు నీళ్లు పట్టాలని, రామయపల్లి గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ జాతీయ రహదారి వెంబడనుండి ప్రధాన కూడల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, రామయపల్లి గ్రామంలో తాగునీటి సమస్య ఉండకుండా చూడాలని రామసభలో చర్చించారు. రామాయపల్లి పెద్ద చెరువులోకి దండుపల్లి పంచాయతీ పరిధిలోని అక్రమ వెంచర్ లో నుండి పెద్ద చెరువులోకి నీరు రావడంతో మంచినీటి చెరువు పూర్తిగా దుర్గంధం అవుతుందని, రామయపల్లి పెద్ద చెరువులో గొర్లు ,బర్లు జీవరాసులు దాహం తీస్తుందని దండుపల్లి అక్రమ వెంచర్ నుండి నాలాను తొలగించి గ్రామ ప్రజల, జీవరాసుల ప్రాణాలు కాపాడాలని, అక్రమ వెంచర్ పై హెచ్ ఎం డి ఏ, ఇరిగేషన్ సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేయాలని కొన్ని రోజుల క్రితం రెండుసార్లు కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ పట్టించుకోవడంలేదని త్వరలో మంత్రి, ముఖ్య మంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్తామని గ్రామసభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెటర్నరీ డాక్టర్ గర్లపాటిలక్ష్మి, రామయపల్లి సెక్రెటరీ బండి రమేష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ, కేశవ అసోసియేషన్ ఎన్జీవో అధ్యక్షులు శివ గౌడ్,మాజీ సర్పంచ్ రావాలి మల్లేష్, రతన్లాల్, వెంకటోళ్ళ బాబు గౌడ్, వెంకటోళ్ళ పండు గౌడ్ , వెంకటోళ్ళ స్వామి గౌడ్, వెంకటోళ్ళ సాయిరాం గౌడ్,జక్కుల కిష్టయ్య, దాచారం సునీత, వాటర్ మెన్ పెద్దల శంకర, జక్కుల సత్యనారాయణ, జక్కుల నర్సింలు జయ శ్రీనివాస్ , తాళ్ల నాగరాజు గౌడ్, వెంకటోళ్ళ ప్రకాష్ గౌడ్, వెంకటోళ్ళ దయానంద్ గౌడ్, జగన్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎం - బ్లడ్ బ్యాంక్ కాలనీ నూతన పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక



హయత్ నగర్ / నగర నిజం: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఐపీఎం - బ్లడ్ బ్యాంక్ కాలనీలో నూతన పాలకవర్గాన్ని కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీలో శాంతి, సమగ్రాభివృద్ధి, వసతుల కల్పన లక్ష్యంగా పనిచేసే నాయకత్వం అవసరమన్న కోరగలపై నివాసితులంతా కలిసికట్టుగా ముందుకొచ్చి తాజా ఎన్నికలు నిర్వహించారు. సభ్యుల సమ్మతి మేరకు ఓటేయకుండానే పాలకవర్గాన్ని ఎన్నుకోవడం విశేషం.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి కాలనీవాసులందరు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో వాననీరు నిల్వ, రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాలపై ముందుగానే చర్చలు జరిపి అభివృద్ధికి కృషి చేస్తామని పాలకవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.నూతన పాలకవర్గంలో అధ్యక్షుడిగా ఎం. నర్సింహా రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్. జంగారెడ్డి, కె. మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎం. గాలయ్య గౌడ్, కోశాధికారిగా ఎ. సుధాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సంయుక్త కార్యదర్శిగా కె. మాధవరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎస్. వెంకటరెడ్డి, కె. లింగా రెడ్డి, ఎస్. రమేష్, సలహాదారులుగా వి. మల్లారెడ్డి, ఎన్. లింగయ్యలు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు ,ప్రజాప్రతినిధులు తదితరులు ,పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి**

**భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి**

**ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**



మెదక్ బ్యూరో/ నగర నిజం, 22 ఏప్రిల్ 2025పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించారని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదని, ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

# హయత్‌నగర్ చంద్ర ఐఐటి నీట్ అకాడమీ

## ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం








**జి హాసిని**
**468/470**



**పి.చరణ్ తేజ్**
**468/470**



**ఎన్ .సాత్విక**
**466/470**



**ఎన్.నిరీక్షణ**
**465/470**

హయత్ నగర్ , ఏప్రిల్ 22,(నగర నిజం) :హయత్‌నగర్, కుంట్లూర్ రోడ్‌లోని తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో చంద్ర ఐఐటి నీట్ అకాడమీ ప్రతిభ చాటుకుంది. మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చంద్ర ఐఐటి నీట్ అకాడమీ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించి, రాష్ట్ర వ్యాప్తంగా ఆకర్షణగా నిలిచారు. ఈ ఫలితాలు అకాడమి యొక్క అద్భుత శిక్షణ, విద్యార్థుల కృషి, వారి శ్రమ యొక్క ఫలితంగా నిలిచాయి. విద్యార్థులు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు.చంద్ర ఐఐటి నీట్ అకాడమీ వ్యవస్థాపకుడు, చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతిష్ఠాత్మక చంద్ర అకాడమీ సహకారంతో మొదటి సంవత్సరంలోనే మా విద్యార్థులు ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మా అకాడమీ విద్యార్థులందరూ నిజమైన కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో ఈ అద్భుతమైన ఫలితాలు సాధించారు. మేము ఎప్పుడూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూనే, వారిని ఒక లక్ష్యాన్ని చేరుకోవడానికి కావాల్సిన ప్రతి అవకాశాన్ని అందిస్తున్నాం. ఈ విజయం మా విద్యార్థుల కృషి ఫలితం మాత్రమే కాదు, వారికి సపోర్ట్ చేసిన వారి సాయంతో సాధించబడింది. తల్లిదండ్రులు మమ్మల్ని నమ్మి తమ పిల్లలను ఈ కాలేజీలో చేర్పించారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుని ఫలితాల్లో చరిత్ర సృష్టించగలగడం ఎంతో గర్వకారణం" అని పేర్కొన్నారు.అకాడమీ విద్యార్థులు మాట్లాడుతూ, "మా అధ్యాపకులు ఇచ్చిన మార్గదర్శకంతో, క్రమశిక్షణ, కష్టపడి శిక్షణతో మా ఫలితాలు సాధించాం. ఈ విజయాన్ని మా తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఇతర స్నేహితులతో పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి మా ధన్యవాదాలు" అని చెప్పారు.వీటితో పాటు, విద్యార్థుల కుటుంబాలు కూడా తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. వారి పిల్లల విద్యాభ్యాసంలో అద్భుతమైన మార్పు మరియు ప్రగతి చూపించిన అకాడమీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. "మా పిల్లలు సొంతంగా ఈ విజయాన్ని సాధించడం ఒక పెద్ద గౌరవం. వారి కష్టతపాటు , అంకితభావం నమ్మకమైన మార్గదర్శకత్వంతో నడిపించబడింది" అని ఒక తండ్రి చెప్పుకొచ్చారు.స్థానికంగా ఈ ఫలితాలు సంబరంగా మారాయి. విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ, అకాడమీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా, అకాడమీ విద్యార్థులు, అధ్యాపకులు, కుటుంబ సభ్యులు కలిసి విజయం సాధించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పటాకులు కాల్చి, మిఠాయిలు విద్యార్థులకు పంచారు. ఈ విజయాలు మరింత మంది విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ , విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో చరిత్ర సృష్టించిన తూప్రాన్ గీతా



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ విడుదలైన ఇంటర్ ఫలితాలలో తూప్రాన్ గీతా కళాశాల విద్యార్థిని టి.కృతిక మొదటి సంవత్సరం ఎం. పి. సి విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించగా,, బై. పి. సి విభాగంలో సి. హెచ్.మహేష్ 440 మార్కులకు గాను 433 మార్కులు , సి. ఇ. సి విభాగంలో సాజిద్ 500 మార్కులకు గాను 468 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎం.పి.సి విభాగంలో ఎన్.కీర్తన 1000 మార్కులకు గాను 992 మార్కులు, బై. పి. సి విభాగంలో బి.శ్రీజ 994 మార్కులు, సి. ఇ. సి విభాగంలో సి.హెచ్.నిహారిక 969 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించడంలో అధ్యాపకుల ప్రణాళికాబద్ధమైన కృషి, విద్యార్థుల నిరంతర శ్రమ,కళాశాల వాతావరణం కారణమని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్ పర్సన్ పి.ఉష ,డైరెక్టర్లు బి. రాఘవేందర్ గౌడ్ , కె .నారాయణ గుప్త , ఎం.కృష్ణ , కె. ప్రసాద్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజు,ఇంచార్జి ప్రిన్సిపాల్ సుధారాణి,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో మోడల్ కాలేజ్ ప్రభంజనం

**972/1000 మార్కులతో కాలేజ్ టాపర్ గా జె. నిశాంత్**

**మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఈ గోపి**



మహేశ్వరం ఎప్రిల్ 22 (నగరనిజం) : మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో మహేశ్వరంలోని ప్రభుత్వ మోడల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈ గోపి పేర్కొన్నారు. 972/1000 మార్కులతో కాలేజీ టాపర్ గా బైపిసి గ్రూప్ టాపర్ గా జె. నిశాంత్ 972/1000,సిఈసి గ్రూప్ నుంచి శ్రీశాంత్ లు 964/1000 మార్కులు సాధించారన్నారు. ఎంఇసి గ్రూప్ నుంచి కే అశ్విని 794/1000 మార్కులు సాధించిందన్నారు. మొత్తంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 76 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు.ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని కే నిర్జల 461/470, బైపిసి విద్యార్థిని కె సాదియా బేగం 429/440, సీఈసీ విద్యార్థిని ప్రియాంక 462/500, ఎంఈసి విద్యార్థిని భవ్య శ్రీ 471/500 మార్కులు సాధించి గ్రూప్ టాపర్లుగా నిలిచారని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఈ గోపి ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో కార్తికేయ కళాశాల " ప్రభంజనం"

- **రాష్ట్ర స్థాయి ర్యాంకులతో దూసుకెళ్తున్న కార్తికేయ కళాశాల**
  **గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులతో తిరుగులేని విజయం**
  **రాష్ట్ర స్థాయి ఎంపీసీ విభాగంలో కార్తికేయ కళాశాల థర్డ్ ర్యాంక్**
  **ముల్లు రోహిణి, ఉప్పుంతల వైష్ణవి లకు ఎంపీసీ విభాగంలో 992 మార్కులతో స్టేట్ థర్డ్ ర్యాంక్**
- **గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం**
- **100 మంది విద్యార్థులకు పైగా 400 పై చిలుకు మార్కులు**
- **మరోమారు విజయకేతనం ఎగురవేసిన ఇబ్రహీంపట్నం కార్తికేయ కళాశాల**
- **క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు**
- **ఇబ్రహీంపట్నం కార్తికేయ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ ,22 ,(నగరనిజం) : తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కార్తికేయ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో దూది ప్రియమణి, దొంతరమోని వైష్ణవి, సోప్పరి అమూల్య లకు 470 మార్కులను గాను 466, 465, 465, బైపీపీలో ఓరుగంటి మనీషా కి 440 మార్కులను గాను 436 మార్కులు, సీఈసీ విభాగంలో మేడారం దీప్తి 500 మార్కులను గాను 484 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ముల్లు రోహిణి 1000 మార్కులకు గాను 992 మార్కులు, బైపీసీ విభాగంలో కదారి శ్రావణి 1000 మార్కులను గాను 988 మార్కులు, సీఈసీ విభాగంలో ఇంద్రకంటి ప్రీతిక 1000 మార్కులకు గాను 974 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో దూది ప్రియమణి, దొంతరమోని వైష్ణవి, సొప్పరి అమూల్యలు 466, 465 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ థర్డ్ ర్యాంకు సాధించారు. వీరంతా రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ కళాశాల విద్యార్థులతో పోటీపడి ఉత్తమ ఫలితాలు సాధించారని కార్తికేయ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్ పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ కళాశాల విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ కళాశాల పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పోరేట్ కళాశాల లకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ద్వారానే జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో కార్తికేయ కళాశాల స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల అధ్యాపక బృందం కుమార్, జంగయ్య, మహేందర్, శివకృష్ణ, నాగరాజు, మల్లేష్, రాజశేఖర్, నాగరాణి, నవనీత, తస్నిమ్, కళాశాల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE